ANDHRA BHOOMI Phone: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
డిస్ప్లేయిత్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
కాంటాక్టు 250 సెం.మీ. 12 వెలలకు „ „ 2-00
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు, కంపెనీ అధ్యక్షోపన్యాసాలు } సెం.మీ. 4-00 వర్డ్ రేటు అదనం
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111879

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	3-75	4-35	4-90
మూడు నెలలకు	11-00	13-00	14-50
అర్ధ సంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 8 : సంచిక 128 * సికిందరాబాద్ 10.2.1968 శనివారం * 6 పేజీలు : 12 పైసలు

ఆర్థిక, సాంఘిక అభివృద్ధి ద్వారా ప్రపంచశాంతికి భద్రత

సైనిక బలాన్ని పెంచుకోవడం మార్గం కాదని దాంత్ ఉద్ఘాటన

వర్ధమాన దేశాలకు ఇతోధిక సహాయానికై వాణిజ్య మహాసభలో సంపన్నరాజ్యాలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ., యు.ఎన్.ఐ)

ఎంతటి శక్తివంతమైనవి అయినప్పటికీ ఆయుధాలు, సాయుధ బలాల వల్లకాక ఆర్థిక సాంఘిక రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే అంతర్జాతీయ రంగంలో భద్రత చేకూరుతుందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ చెప్పారు.

ఐక్యరాజ్యసమితి అధ్వర్యంలో ఇక్కడ జరుగుతున్న వాణిజ్యం అభివృద్ధి విషయాల ప్రపంచ మహాసభలో ప్రసంగిస్తూ, సంపన్న దేశాలు తమ జాతీయాదాయంలో ఒక శాతం సొమ్మును వర్ధమానదేశాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేకించాలనిసమితి జనరల్ అసెంబ్లీ సూచించినలక్ష్యాన్ని సంపన్న దేశాలు అన్నీ అంగీకరించలేదు అ ఎంతోదూరం లేదని ఉథాంట్ తమ ఆశాభావం ప్రకటించారు.

వాణిజ్య మహాసభ సమావేశాలు జరుగుతున్న విజ్ఞాన భవన్ సమావేశ మందిరం నేడు ప్రేక్షకులతో కిక్కిరిసిపోయింది. ఉథాంట్ ప్రసంగం వినడానికి వచ్చినవారిలో కొందరు కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు.

ఉథాంట్ ప్రసంగం ప్రారంభానికి ముందు, ప్రసంగం ముగిసిన సమయంలోను సభాభవనం హర్షధ్వానాలతో మార్మోగిపోయినది.

అంతకు ముందుగా, వివిధ దేశాల ప్రతినిధివర్గాల నాయకులు ఉథాంట్ ను కలవడంకొన్నారు.

సూతనదృక్పథం అవశ్యకత

సంపన్న దేశాలలో శ్రామిక శక్తి కొరత ఉన్నది. పెట్టుబడికి సైతం కొరత ఉన్నది. అయినప్పటికీ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఈ రెండు వనరుల వినియోగానికి సంబంధించి ఉత్తమ ఫలితాలనిచ్చే మార్పులను ప్రవేశపెట్టడానికి వారు అంగీకరించడం లేదు. శ్రామికశక్తిని వర్ధమాన దేశాల నుండి సమకూర్చుకొనడం అత్యంత ప్రయోజనకరం కాగలదని ఉథాంట్ తమ ప్రసంగంలో చెప్పారు.

ప్రపంచ దేశాలమధ్య వాణిజ్య సంబంధాలలో సహేతుకమైన పాతిపదికపై సర్దుబాటు చేయడంవల్ల వర్ధమాన దేశాలకన్న సంపన్న దేశాలకుచేకూరే ప్రయోజనాలు తక్కువేమోకాదని అన్నారు.

వాణిజ్య సంబంధాల పెంపుదలకు అడ్డుగోడలను తొలగించాలనీ, వర్ధమాన దేశాలకుచేసే సహాయంమున్ముందు ఫలితాలనిచ్చే పెట్టుబడిగా భావించాలనీ సంపన్న దేశాలను ఉథాంట్ ఉద్బోధించారు.

అంగీకారయోగ్యమైన పరిష్కార మార్గాల అన్వేషణలో "అయా దేశాల పట్టుదలలు" అవరోధంగా నిలవరాదని మామూలుగా చెప్పే విషయాలను అధిగమించడానికి మహాసభలోని అన్నిపక్షాల వారు శక్తివంచన లేకుండా ప్రయత్నించాలని ఆయనచెప్పారు.

వాణిజ్య విషయాలపై అల్జీర్స్‌లో జరిగిన వర్ధమాన దేశాల సమావేశం నిర్ణయాలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో చర్చలకు ప్రాతిపదిక మాత్రమేకాని కోర్కెల పత్రంకాదని ఉథాంట్ అభివర్ణించారు.

ప్రపంచబ్యాంకు అధ్యక్షుని ప్రసంగం

నేటిఉదయం సమావేశంలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జార్జివుడ్స్ అరమరికలు లేనివిధంగా ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు.

ఉత్పత్తిని పెంపొందించి, ఆర్థిక సోమ తను సుస్థిరపరిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలపై నిధులను వినియోగించాలని ఆయనచెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాలు ఆశించిన విధంగా ముందుకు సాగడంలేదనీ, వర్ధమాన దేశాలకు సహాయంచేసే విషయంలో సంపన్న దేశాలు ఆలస్యం చేస్తున్నాయనీ, కొన్ని సందర్భాలలో నిర్లక్ష్యం చూపుతున్నాయనీ ఆయన చెప్పారు. అయితే అదే సమయంలో వర్ధమానదేశాలుకూడా స్వయంకృషికి ఆదారనడటానికి శక్తివంచన లేకుండా కృషిచేసామని చెప్పుకోలేనిస్థితిలోఉన్నాయని వుడ్స్ అన్నారు.

కొన్ని సంపన్న దేశాలు చేపట్టిన సహాయ కార్యక్రమాలను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు విమర్శిస్తూ, ఈ కార్యక్రమాలద్వారా అధిక ఆదాయం కలిగిన దేశాలకు మాత్రమే ప్రయోజనం చేకూరినదని అన్నారు.

వర్ధమాన దేశాలలో ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు సహాయంచేసే విషయంలో కొన్ని సంపన్న దేశాల వైఖరిలో మార్పు వ్యక్తమౌతున్నదని హర్షం ప్రకటిస్తూ, విదేశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడడానికి గాను తమ దేశాల బడ్జెట్ మొత్తాన్ని కొన్ని సందర్భాలలో 2శాతం మేరకు హెచ్చించడానికి కెనడా, డెన్మార్క్, జర్మనీ, జపాన్, హాలెండ్, స్విడెన్ ప్రభుత్వాలు ఇటీవల నిశ్చయించాయని వుడ్స్ పేర్కొన్నారు.

హర్యానా సిబ్బంది సమ్మె సందర్భంలో 200 మంది అరెస్టు

చండీగఢ్, ఫిబ్రవరి 9 (యుఎన్ ఐ)

సిబ్బంది సమాఖ్య విజ్ఞప్తి పురస్కరించుకొని హర్యానా ప్రభుత్వోద్యోగులు రెండు రోజులపాటు జరిపినసమ్మె నేటితో ముగిసింది.

చండీగఢ్‌లోని సచివాలయంతో సహా రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ కొద్దిమంది సిబ్బందితోటే పని చేసారు. 95 శాతం వరకూ సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారని సమాఖ్య ప్రకటించింది.

ప్రభుత్వానికి విధేయులై ఉన్న ఉద్యోగులను అటకాయించారనే ఆరోపణలపై మమూరు రెండు వందల మందిని అరెస్టు చేసినట్టు సమాఖ్య తెలిపింది.

శాంతియుతంగా సమ్మె చేసున్న ఉద్యోగులపై పోలీసులు లాఠీచార్జి జరిపారు.

ప్రభుత్వం ఈ విధంగా అణచివేత చర్యకు తలపడింది కాబట్టి ఇక సమ్యాగ్రహాలు జరుపుతూ అరెస్టు కావడం ద్వారా ఉద్యమాన్ని కొనసాగించడమే మార్గమని కార్యాచరణ సమితి ప్రకటించింది.

భావి కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం సిబ్బంది సమాఖ్య సర్వ ప్రతినిధి సభ రేపు జరుగుతుంది.

అతుల్య ఘోష్‌ను పార్టీనుండి తొలగించాలని తిరుగుబాటువర్గం కోరిక

నేటి మధ్యాహ్నంలోగానే అధ్యక్షుని నిర్ణయం ప్రకటించాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

శ్రీ అతుల్యఘోష్‌ను పార్టీ నుండి తొలగించాలన్న తమ కోరికపై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప రేపు మధ్యాహ్నంలోగా నిర్ణయం గ్రహించాలని బెంగాల్ కాంగ్రెస్ తిరుగుబాటు వర్గం నాయకులు కోరుతున్నారు.

బెంగాల్ శాసన మండలి సభ్యుడు శ్రీ అతులోఘోష్ విలేకరులతోమాట్లాడుతూ "కాంగ్రెస్ కార్యవర్గం నుండి శ్రీ అతుల్యఘోష్‌ను తొలగించాలని మేము కోరాము. రాష్ట్రంలో అడ్హాక్ కమిటీని ఏర్పాటుచేసి దానిలోను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలోనూ చేరడానికి బాగు కమిటీలోనూ ఆయనకు సభ్యత్వం ఉండకూడదని కూడా కోరాము" అని చెప్పారు. అంతకు ముందు ఆయన తన సహచరులు 16 మంది తోపాటు శ్రీ నిజలింగప్పతోగంటసేపు చర్చలు జరిపారు.

తాము రేపు సాయంకాలం కలకత్తా వెళ్ళిపోతున్నామని అందువల్ల మధ్యాహ్నంలోగా అధ్యక్షుని నిర్ణయం తెలియజేయాలని కూడా కోరామని ఆయన చెప్పారు.

"మీ నిర్ణయమేమిటని" శ్రీ నిజలింగప్పను ప్రశ్నించగా, నిర్ణయం ప్రకటించడానికి ముందు రేపు మరొకసారి తిరుగుబాటు నాయకులతో చర్చలు జరుపుతానని సమాధానమిచ్చారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు తన నిర్ణయం ప్రకటించడానికి ముందు శ్రీ వి.వి.గిరి, శ్రీ మొరార్జీలను కూడా కలుసుకోవచ్చును.

ఫిబ్రవరి 14వ తేదీన అఖిలభారత సమావేశ ప్రారంభమైనప్పుడు మంత్రివర్గాన్ని పడగొట్టడానికి పేచీకున్న పథకం అమలు జరుపుతారా అని ప్రశ్నించగా "నేను అనుకోను అనలేదు" అని శ్రీ అతులోష్ ఘోష్ సమాధానమిచ్చారు.

ఈ తిరుగుబాటువర్గం నాయకులు సమావారం, వాణిజ్యశాఖ మంత్రి శ్రీ కె. కె. షా కూడా కలుసుకొన్నారు.

బెంగాల్ నాయకులకు నిజలింగప్ప పిలుపు

కాంగ్రెస్ పార్టీనుండి పెద్దలగు తామని కొందరు శాసనసభ్యులు చెప్పడంవల్లనే ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించడానికి పేచీకి ఢిల్లీకి రావలసిందని కార్యవర్గసభ్యుడు శ్రీ అతుల్యఘోష్, బెంగాల్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ కె.ఎన్. దాస్‌గుప్తా, పి.సి. చంద్రలకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప పేటిరాత్రి లేఖద్వారా చెప్పారు.

ఈ ముగ్గురు నాయకులు రేపు ఉదయం విమానంలో ఢిల్లీకివస్తున్నారు.

చెరకు కనీసధర మార్చరాదని నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

1968-69వ సంవత్సరంలో చక్కెర ఫ్యాక్టరీలకు సరఫరా చేసే చెరకు కనీసధర మార్చరాదని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రధానితో భూటాన్ రాజు చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

భూటాన్ రాజు ప్రధాని ఇందిరాగాంధీతో నేటి మధ్యాహ్నం 45 నిముషాలు చర్చలు జరిపారు.

భూటాన్ రాజు, ప్రధానితో 15 నిముషాల విడిగా సంభాషణలు జరిపారు. అనంతరం విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కౌల్, భూటాన్‌లో రాజకీయ అధికారి శ్రీ మినన్ కూడా చర్చలలో పాల్గొన్నారు.

స్వరణ్‌సింగ్ ఢిల్లీ తిరిగి రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

ఇరాక్‌లో ఐదురోజులపాటు పర్యటించి రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేటి రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఖేసన్ స్థావరంపై గెరిల్లాల ముట్టడి

సైగాన్, ఫిబ్రవరి 9 (రాయిటర్)

ఖేసాన్ సైనికస్థావరాన్ని ప్యాథేట్ లావ్ స్వాధీనం చేసుకొన్న ఉత్తరవియత్నామ్ సైనికులు అక్కడి మరికొన్ని టాంకులను, యుద్ధావసర సామగ్రిని తరలించినట్టు అమెరికా ప్రభుత్వ ప్రతినిధి చెబుతున్నారు.

ఉత్తరవియత్నామ్ సైనికులు నిన్న తెల్లవారకముందే ఒక కేంద్రంపై భారీ ఎత్తున దాడిచేశారని, ఖేసాన్‌లోను, దానికిచుట్టు పట్ట మా ఉన్న కేంద్రాలలోని అమెరికా దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ సైనికులపై ఇంకా దాడి చేస్తూనే ఉన్నారని ఆయన చెప్పారు.

త్వరలో పంజాబ్ మంత్రివర్గ విస్తరణ

చండీగఢ్, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

పంజాబ్ మంత్రివర్గంలో త్వరలో మరికొంత మందిని చేర్చుకొనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

తమ మంత్రివర్గంలో ఎంతమంది అవసరమో వారిని చేర్చుకొనగలరో ఆయన చెప్పలేదు.

మధ్యప్రదేశ్ హోమ్ శాఖ సహాయమంత్రి రాజీనామా

భోపాల్, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

మధ్యప్రదేశ్ హోమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ ఛత్రాలాల్ చౌదరి తమ పదవికి రాజీనామా చేసారు. రాజీనామా కారణం తెలియలేదు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ బదలీపై సంయుక్త విధాయక్ దళ్‌లో విభేదాలు వచ్చినట్టు తెలుస్తున్నది.

అస్సామ్ అల్లర్ల సందర్భంగా పోలీస్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

గౌహతి, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

కాలాసాంగాకి రెండు మైళ్ళలోగల విజయనగర్‌లో రిపబ్లిక్ దినోత్సవం నాటి ఆందోళనల సందర్భంలో విధి నిర్వహణలో అలక్ష్యం చూపారనే నేరంపై ఆ ప్రాంతం పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేసారు. భరాల్ముక్ పోలీస్ చౌకీలోని పోలీస్ అధికారినికూడా సస్పెండ్ చేసినట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ చెప్పారు.

ఆటోమేషన్ పట నిరసనగా బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

బొంబాయి, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

రిజర్వుబ్యాంకు బొంబాయి కార్యాలయంలోకంప్యూటర్‌ను ప్రవేశపెట్టటం పట్ల నిరసనగా రిజర్వుబ్యాంకు ఉద్యోగులతో పాటు ఇతర బ్యాంకుల ఉద్యోగులు భిన్నవంస్థలఉద్యోగులూ నేడు లాంచి మంది నేడు ఇక్కడ ప్రదర్శనలు జరిపారు.

సిబ్బంది సంఘ విజ్ఞప్తిని పురస్కరించుకొని రిజర్వు బ్యాంకుకు చెందిన వేలాది మంది ఉద్యోగులు నేటి మధ్యాహ్నం సమావేశమై నిరాహారదీక్షలు చేస్తూ బ్యాంకు ఆదాయానికు దాదాపు చుట్టుముట్టారు.

బ్యాంకు ఉద్యోగుల పోరాటానికి తమ పూర్తి సహకారం లభించగలదని అఖిలభారత వౌళారేవు కార్మికసంఘాల అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి ప్రకటించారు.

సంబంధిత్రైపాడ్‌కు కోర్టు ధిక్కరణ నేరంపై జరిమానా

కొచ్చిన్, ఫిబ్రవరి 9

కోర్టు ధిక్కరణ నేరంపై కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌కు రాష్ట్ర హైకోర్టు వేయి రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో నెల రోజుల శిక్ష విధించినది.

గత సంవత్సరం నవంబర్ 9వ తేదీన ఆలెప్పీలో ప్రతిభా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ నంబూద్రిపాద్ దేశంలో వ్యాయస్థాన వ్యవస్థ పై చేసిన వ్యాఖ్యలు వ్యాయస్థానం వ్యవస్థ ప్రతిష్ఠకు భంగకరంగా ఈ వ్యవస్థను న్యూనతపరచేవిగామా ఉన్నట్టువాదించి బారాయణ నంబియార్ దాఖలుచేసిన అభియోగపత్రంలో పేర్కొన్నారు.

న్యాయమూర్తులు శ్రీ పి.టి. రామన్ నాయర్ కె.కె. మాథ్యూ, టి. యస్. కృష్ణమూర్తితో శ్రీ కె.కె. మాథ్యూ మాత్రం ఈతీర్పుతో ఏకీభవించక భిన్నాభిప్రాయాన్ని ప్రకటించారు.

ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ నేడు హైకోర్టులో హాజరైనారు.

నంబూద్రిపాద్ ప్రసంగం పత్రికలలో ప్రచురించిన పాఠంలోని కొన్ని భాగాలను వారి తన పిటిషన్‌లో ఉటంకించారు.

"దమన కాండకు పాల్పడనంగా న్యాయస్థాన వ్యవస్థ ఉపయోగపడుతున్నదని మార్క్సు ఎంగెల్సు అనడం భావించారు నేడుకూడా అదే పరిస్థితి కొనసాగుతున్నది.....వర్గ ప్రయోజనాలు వర్గద్వేషం, వర్గ పక్షపాతంతో న్యాయమూర్తులే న్యాయమూర్తులు వ్యవహరిస్తారు. కుక్షింభరుడైన ధనికునికీ, ఒక్క చిక్కిన నిరుపేదకు మధ్య వచ్చే అభియోగాలలో న్యాయమూర్తి ధనికుని వైపే మొగ్గుచూపుతాడు... న్యాయస్థాన వ్యవస్థను పాలక వర్గంలోని ఒక భాగగానే పార్టీ భావిస్తుంది" అని శ్రీ నంబూద్రిపాద్ చెప్పినట్టుగా పేర్కొంటూ పత్రికలు ప్రకటించిన పాఠం భాగాలను మరి కొన్ని ఇతర అంశాలను పిటిషనర్ పేర్కొన్నారు.

ఈ మాటలు న్యాయ స్థాన వ్యవస్థ ప్రతిష్ఠకు భంగకరంగా ఉన్నాయని నాయమూర్తులను అప్రతిష్ఠ పాల్జేయడానికి ఉద్దేశించినవని పిటిషనర్ పేర్కొన్నారు.

న్యాయస్థాన వ్యవస్థపట్ల ప్రజలలో గల విశ్వాసాన్ని నిర్వీర్యంచేయడానికి ఈ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలను పురికొల్పడానికి ఈ వ్యాఖ్యలు ఉద్దేశించారని పిటిషన్‌లో చెప్పారు.

శ్రీ నంబూద్రిపాద్ సమర్పించిన సమాధానంలో తాను తన రాష్ట్రంలోని న్యాయస్థాన వ్యవస్థను గానీ దేశంలో న్యాయస్థాన వ్యవస్థనుగానీ ఏ విధమైనప్పుడు మంత్రి ఏ విధమైనప్పుడు మంత్రి ఏ విధమైనప్పుడు మంత్రి తన ఉద్దేశం కాదని వివరించారు.

ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ పక్షాన వి. కె. కృష్ణమీనన్ వాదించారు.

కొరియాతో చర్చలు జరుపుతున్న అమెరికా అధికారి బదలీ

వాషింగ్టన్, ఫిబ్రవరి 24 (రాయిటర్)

ఫ్యూబ్లో నౌకా విడుదలపై ఉత్తర కొరియాతో చర్చలు జరుపుతున్న అమెరికా అధికారి స్మిత్‌ను పాన్‌మున్‌జామ్ నుండి బదలీ చేస్తున్నట్టు అమెరికా నౌకాదళ కార్యాలయం వారు ప్రకటించారు.

పెన్సాకోలా హెడ్‌క్వార్టర్స్ రెండవ నౌకాదళ జిల్లా అధికారి గిల్బర్ట్ వుడ్ వర్డ్‌ను నియమించారు. ఆయన ఏప్రిల్ ఒకటవ తేదీన పదవీ స్వీకారం చేస్తారు.

స్మిత్‌ను బదలీ చేయడంలో విశేషమేమీ లేదని అధికారులు చెప్పారు.

ఫ్యూబ్లో నౌకలో పట్టుబడిన 80 మంది ఉద్యోగులను నిన్న హ్యాంగ్ యాంగ్ నగరకు తీసుకు వెళ్లారనీ, వారిని ఉత్తర కొరియా అప్పగించినదనీ దక్షిణ కొరియా పత్రికలు ఒక వార్త ప్రచురించినట్టు రేడియో మండి ఎ.ఫ్.పి. విలేకరి వ్రాస్తున్నారు.

పాన్‌మున్‌జామ్ వద్ద వారిని అమెరికాకు అప్పగించడానికి తీసుకువెళ్తున్నట్టు కూడా ఆ పత్రిక వ్రాసింది.

వారి విడుదలపై అమెరికా ఇంకా చర్చలు జరపవలసివున్నట్టు తెలుస్తున్నది.

యు. పి. సంయుక్తదళ్ పార్టీల రాజీ

ముఖ్యమంత్రిగా చరణ్‌సింగ్ కొనసాగాలని తీర్మానం

లక్నో, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ.)

ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌పట్ల సంయుక్త విధాయక్ దళ్ సర్వసభ్య సమావేశం విశ్వాసం ప్రకటించడంతో ఇరవైతొమ్మిదు వేర్పడిన ప్రతిష్టంభన నేడు తొలగి పోయింది.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలదని శ్రీ చరణ్‌సింగ్‌ను ఆ సమావేశం కోరింది.

ప్రభుత్వంలో తిరిగి చేరవలసినదిగా మితవాద కమ్యూనిస్టు పార్టీ, ఎస్.ఎస్.పి. స్వతంత్ర పార్టీలకు ఆ సమావేశం విజ్ఞప్తి చేసింది

శ్రీ చరణ్‌సింగ్ వాయకత్వానికి తమ పార్టీ వ్యతిరేకమనీ అయితే సంయుక్త విధాయక్ దళ్‌లోని ఇతర పార్టీలు కోరితే ఆయన నాయకునిగా ఉండవచ్చనీ ఎస్.ఎస్.పికి చెందిన శ్రీ ఉగ్రసేన్ చెప్పారు.

అసెంబ్లీలోని పార్టీ నాయకుడుతప్ప మరెవరుకూడా సంయుక్త విధాయక్ దళ్ సమావేశానికి హాజరు కారాదనే నిర్ణయాన్ని ధిక్కరించి ఎందుకు హాజరు కావలసి వచ్చినదని శ్రీ హుకుమ్‌సింగ్ హరిహార్ అనే సభ్యుని ఎస్.ఎస్.పి. పదాధికారి నిలదీసారు.

సుప్రీంకోర్టుకు అప్పీలు చేయనున్నట్టు నంబూద్రిపాద్ ప్రకటన

కాలికట్, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

కోర్టు ధిక్కరణ కేసులో తనకు జరిమానా విధిస్తూ కేరళ హైకోర్టు చెప్పిన తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు ఇక్కడ చెప్పారు.

భాషాసమస్య సమగ్ర పరిశీలనకై ప్రతిపక్ష నాయకుల సమావేశం

21వ తేదీన ఏర్పాటు చేసినట్టు తెన్నేటి విశ్వనాథం ప్రభృతుల ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

అధికారభాషా చట్టంతోపాటు భాషా సమస్య యావత్తును కూలంకషంగా పునఃపరిశీలించాలని హిందీయేతర రాష్ట్రాల రాజకీయ నాయకులతో సంప్రతించి భావి విధానాలను నిర్ణయించాలని లోక్ సభ సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, రాష్ట్ర శాసన సభ ప్రతిపక్ష నాయకులు ఐదుగురు నేడు జారీచేసిన ఒక ప్రకటనలో సూచించారు.

దేశ సమైక్యత అభివృద్ధికి దెబ్బతగలని విధంగా భాషా సమస్యను పరిష్కరించ ప్రభుత్వమే నిర్వహించాలని కూడా వారు సూచించారు.

భాషా సమస్యను గూర్చి చర్చించడానికై ఫిబ్రవరి 21వ తేదీన హైదరాబాద్‌లో ప్రతిపక్ష నాయకుల సమావేశం ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు. ఈ సంయుక్త ప్రకటనపై శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ టి. నాగిరెడ్డి, కాజరామశర్మ, శ్రీ సి.వి.కె రావు, శ్రీ వి.వి. రామచారి, శ్రీ డి. గోవిందరాజులు సంతకాలుచేసారు.

గుజరాత్ ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానంవోమిట

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

శ్రీ హితేంద్రదేశాయ్ మంత్రివర్గంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానం గుజరాత్ శాసనసభలో నేడు విగిపోయినది.

అవిశ్వాసతీర్మానానికి అనుకూలంగా 69 వోట్లు, వ్యతిరేకంగా 96 వోట్లు వచ్చాయి.

మధురై కాలేజీ విద్యార్థులు హిందీ తరగతుల బహిష్కరణ

మధురై, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

స్థానిక అమెరికన్ కళాశాలలోని బి. కామ్. విద్యార్థులు నేడు హిందీ తరగతులను బహిష్కరించారు.

కాలేజీ విద్యార్థులు హిందీ రెండవభాషగా అధ్యయనం చేయాలి. విద్యార్థులు నేడు కళాశాలఆవరణలోని తమ హిందీ పుస్తకాలను తగులబెట్టారు.

విద్యార్థుల ప్రతినిధివర్గం మధురై యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మహాలింగమ్‌ను తమకు హిందీ బోధించవద్దని కోరినది.

హనోయ్ ప్రాంతంపై అమెరికా గూఢచర్యాల విమానం కూల్చివేత

హాంకాంగ్, ఫిబ్రవరి 9 (రాయిటర్)

హనోయ్ ప్రాంతానికి గూఢచర్యాల నిమిత్తం వెళ్ళిన ఒక విమానాన్ని కూల్చివేసినట్టు హనోయ్ రేడియో నిన్న రాత్రి ప్రకటించినది ఈ విమానం పైలట్ లేకుండా వయనించేది.

సంయుక్త కార్యదర్శి పదవికి రాజీనామా

సంయుక్త విధాయక్ దళ్ సర్వసభ్య సమావేశం కోరింది.

ఆయా దేశాల పట్టుదలలు అవరోధం

ఆయా దేశాల పట్టుదలలు అవరోధం

సహాయక దేశాల విధానాలతో మార్పు అవసరం

ప్రపంచ ఆహార సంస్థ డైరెక్టర్ జనరల్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ ఎ. హెచ్. బోయెర్మా కూడా నిర్మొగమాటంగా మామూలుస్పష్టంగా వాణిజ్యసభలో ప్రసంగించారు

సహాయం చేస్తున్న దేశాలు తమ విధానాలను మార్చుకోవాలని, వాటి సహాయంలో కొంతభాగం వర్ధమాన దేశాల వ్యవసాయాభివృద్ధికోసం ప్రత్యేకంగా కేటాయించాలని ఆయన చెప్పారు. వర్ధమాన దేశాలుకూడా తమ బాధ్యతను గుర్తించి వ్యవసాయోత్పత్తిని అధికంచేసుకొని, దిగుమతులను తగ్గించుకోవాలని. ఆ విధంగా మిగిలించుకొన్న విదేశీ మారక ద్రవ్యాన్ని అభివృద్ధికార్యక్రమాలకోసంవినియోగించుకోవాలని ఆయన హితవు చెప్పారు.

యూరోపు ఉమ్మడి మార్కెట్ ప్రతినిధివర్గ నాయకుడు ఎడోర్డో మార్టిన్ ప్రసంగం కూడా ఉత్తేజకరంగానే ఉన్నది.

ఎగుమతులకు అవకాశాలుగల పరిశ్రమల అభివృద్ధిలో వర్ధమానదేశాలకు ఉమ్మడి మార్కెట్ సహాయం చేస్తుందని ఆయన అన్నారు.

పి ఎల్. 480 పై విమర్శ

అమెరికా ప్రభుత్వం పి.ఎల్. 480 నిధులను వినియోగిస్తున్నతీరును మరలాలి ఆర్థిక శాఖ మంత్రి అలెక్ కెయిర్న్‌క్రాస్ విమర్శించారు.

ఈ చట్టం అమలులో వర్ధమాన దేశాల ప్రయోజనాలపట్ల ఆసక్తి ఎంత మాత్రం కనబరచడంలేదని. ఇది పదో ఒక్క దేశంలో మాత్రమే జరగడంలేదని. ఈ సమస్యను ఈ మహాసభ ప్రత్యేకంగా చర్చించాలని ఆయన చెప్పారు.

భారత ప్రతినిధివర్గం హర్షం

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు జార్జివుడ్స్ ప్రసంగాలు హర్షదాయకంగా ఉన్నాయని భారత ప్రతినిధివర్గం ప్రకటించింది.

వీరిద్దరు ప్రపంచ ఆర్థిక సమస్యలను స్థూలంగానూ, వర్ధమాన దేశాల సమస్యలను సూక్ష్మంగానూ పరిశీలించారని భారత ప్రతినిధివర్గ ఉపనాయకుడు, వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీఖుర్రేషి యు.ఎన్.ఐ.కి చెప్పారు.

ధాన్యసేకరణ ఉత్తర్వు రద్దుపై హైకోర్టులో కేరళ ప్రభుత్వం అప్పీలు

కొచ్చిన్, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

ధాన్యం, బియ్యంసేకరణలో నిల్వల స్వాధీనీకరణకూ కేరళ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు చెల్లవని కొట్టివేస్తూ నిన్న కేరళ హైకోర్టు "సర్టిఓరి" ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచికి కేరళ ప్రభుత్వం అప్పీలు చేసుకున్నది

ఆ అప్పీలును కేరళహైకోర్టు డివిజన్ బెంచి పరిశీలనకు స్వీకరించింది.

తీర్పు ప్రకటించేవరకూ ధాన్య సేకరణ ఉత్తర్వులను అమలు పరచరాదని కూడా డివిజన్ బెంచి ఆదేశించినది.

అప్పీలుపై ఈనెల 21వ తేదీన విచారణ జరుగుతుంది.

పంచాంగం

శనివారం - ఫిబ్రవరి, 10

స్వస్తిశ్రీ చాంద్రమాన పరాభవనామ సంవత్సర మాఘ శుక్ల పక్షే దశమి మధ్యాహ్నం గం 1-19 నిముషములకు. తదుపరి ద్వాదశి మృగశిర ఉదయం గం. 8-18 నిముషములకు తర్వాత అర్ద్రా నక్షత్రం పాయంత్రం గం 6-07 నిముషముల నుండి గం 6-48 నిముషములకు.

ఉదయమధ్యాహ్న సమయములు ప్రయాణములకూ ఉద్యోగప్రయత్నములకూ. పెళ్ళిళ్ళకూ, కిడారి గృహప్రవేశ విషయములకూ. వ్యాపార సంబంధ విషయములకూ. బంధుమిత్రులనుండి సహాయాపేక్షకూ శుభము.

ఆంధ్ర భూమి

శనివారం, 10 ఫిబ్రవరి 68

లక్ష్య వైరుధ్య దేశాల వాణిజ్య సమాలోచనలు

కులవారు, లేనివారు అన్న వర్గీకరణ గ్రామాలు. పట్టణాలు, నగరాలలో నివసించే వ్యక్తులకు మాత్రమే వర్తించేదికాదు అది ప్రపంచ దేశాలకు కూడా వర్తిస్తుంది. అది ప్రపంచ సమస్య

ప్రస్తుతం ఢిల్లీలో ఇటువంటి సమస్యలనే పరిశీలించడానికి అంతర్జాతీయ మహాసభ ఒకటి జరుగుతున్నది. దానిని లక్ష్య రాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి వ్యవహారాల మహాసభ అని అంటున్నారు వర్తమాన దేశాలు బడుగుదేశాలు ఆర్థికాభివృద్ధిని సాధించడానికి సహాయం అందజేసే మార్గాల గురించే కాక, ఆ దేశాల నుండి ఎగుమతులను ప్రోత్సహించడానికి కల్పించవలసిన సౌకర్యాల గురించి కూడా ఈ మహాసభ పరిశీలిస్తున్నది.

ఇది చాలా క్లిష్టమైన సమస్య ధనిక దేశాలు దాతృత్వం ప్రదర్శించి వెనుకబడిన దేశాలకు, వర్తమాన దేశాలకు వెంటనే టారిఫ్ తదితర సౌకర్యాలు కల్పించేట్టు చేయడం తేలికైన పని కాదు. ఉపన్యాసాలలో ప్రపంచ దేశాల సహకారం గురించి మాటాడినప్పటికి ఏదేశం కూడా తన జాతీయ ప్రయోజనాలను వదులుకోడానికి సిద్ధపడదు

ఆ మహాసభ ఇంకా కొనసాగుతున్నది. గనుక ఫలితాన్ని గురించి తెలుసుకోడానికి కొంత కాలం పడుతుంది. కాని ఒక విషయం మాత్రం స్పష్టం. సంపన్న దేశాలు వెనుకబడిన రాజ్యాలకు స్వార్థరహితంగా సహాయం అందజేయడానికి ముందుకు రావడమన్నది ఏనాటికైనా కల్ల వివేకవంతులెవరూ ఆశించరు కూడా ఒక సమాజంలోనే అలాటి దృక్పథానికి స్థానంలేనప్పుడు అంతర్జాతీయ వాణిజ్యంలో దానికి స్థానముండే అవకాశమే లేదు.

అంటే ఢిల్లీ మహాసభ వల్ల ఫలితం ఏమీ ఉండబోదని చెప్పడం ఉద్దేశ్యం కాదు ఉండవచ్చు. పైగా అలాటి సభ జరగడం కూడా ఒక విధంగా మంచిదే.

అగ్రరాజ్యాలు ఇవ్వజూపుతున్న సౌకర్యాల గురించి ప్రసావించే ముందు ఒకటి రెండు విషయాలు పేర్కొనవాలి ముందు వర్తమాన దేశాల మధ్య ఐక్యతలేదు. ప్రాంతాలు, జాతులు ఆధారంగా వర్గాలను ఏర్పరచుకుని సంకుచిత దృష్టితో మహాసభకు వచ్చారు. అది సహజమైనదే. రెండవది ఆర్థిక ప్రయోజనాలు, రాజకీయ ప్రయోజనాలు కలిసి ఉంటాయే తప్ప విడదీయడానికి వీలులేదు. అదీకాక సంపన్నదేశాల మధ్య కంటె వర్తమాన దేశాల మధ్యే విభేదాలు తీవ్రంగా ఉన్నాయి. ఇంతవరకు వాలగుసారు వాకౌటు జరిగాయి కారణాలు సుస్పష్టం. వర్తమానదేశాల ప్రయోజనాల మధ్య సామ్యం చాలా స్వల్పం రాజకీయ సంబంధమైన ఆవేశ కావేషాలు పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి.

వర్తమానదశలో ఉన్న దేశాలకు పరస్పర ఈర్ష్యాద్వేషాలు ఎక్కువగా ఉంటాయి. యాచకోయాచకశ్రుతి అన్న న్యాయం ప్రకారం ఆర్థికంగా వెనుకబడి ఉన్న దేశాల మధ్య రాజకీయ విభేదాలు తీవ్రంగా ఉంటున్నాయి పైగా సంపన్న దేశాల అభిమానం చూరగొనడానికి అనేక విధాల ప్రయత్నిస్తుంటాయి అదంతా సహజమే.

ఇక్కడ మౌలికమైన ప్రశ్న ఒకటి ఉద్భవిస్తుంది. సంపన్న దేశాలు బడుగు రాజ్యాలకు సహాయం ఎందుకు ఇవ్వాలి? కారణాలు అనేకానేకంగా ఉన్నాయి. అన్నిటిలోకి ముఖ్యమైనది ప్రాప్తం

పేదదేశాల సంఖ్య సంపన్న దేశాలకంటె చాలా ఎక్కువ. ఆదేశాల జనాభా సంపన్న దేశాలకు ప్రమాదకరంగా రూపొందుతున్నది కొన్ని త్యాగాలు చేస్తేతప్ప సంపన్న దేశాలు ఎంతో కాలంపాటు తమ వర్గాన్ని సంరక్షించుకోవడం కష్టం

ఇది ప్రాథమిక సత్యం కనీసం ఈ ఒక్క విషయంలోనైనా మావో సేటుంగ్ పరిశీలన సరియైనది. సంపన్న దేశాలు పేద దేశాల తోడ్పాటుతోనే సంపన్నంగా ఉండగలుగుతున్నాయి పైగా నేడు ప్రపంచ వాతావరణం వాటికి అనుకూలంగా లేదు. గనుక కొంత మేరకు బడుగుదేశాలకు సహాయం అందచేస్తూ. కొన్ని ఆశలు కల్పిస్తూ అడుపులు విధిస్తూ అదేశాలను చీల్చిఉంచుతాయి సంపన్న దేశాల మధ్య భేదాభిప్రాయాలు. కలహాలు ఉండవచ్చు కాని వెనుకబడిన దేశాలు తమతో పోటీకి సిద్ధమయే విధంగా అభివృద్ధి చెందకుండా చేయడానికి అవన్నీ ఏకమవుతాయి ఈ విషయంలో రష్యా అమెరికా రెండు దేశాలు అవలంబిస్తున్న పద్ధతి ఒక విధంగానే ఉన్నది వారి మధ్యతగాదా అలా తమతమ పలుకుబడులను విస్తరించుకునే విషయంలోనే

ఆసియా దేశాలపై పెత్తనం చలాయించాలన్న కాంక్షతో ఇప్పుడు ఆ దేశాలు తమ కార్యరంగాన్ని ఈ ప్రాంతానికి మార్చాయి

వర్తమాన రాజ్యాలకు ఈ విషయం తెలుసు. కాని చిరకాల దాస్యంవల్ల వారు జ్ఞాపకశక్తిని కోల్పోవడం కొంత అగ్రరాజ్యాల సహాయంలేనిదే వృద్ధిలోకి రాలేమన్న భయం కొంత తమ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోడానికి అవి ప్రయత్నించకుండా చేస్తున్నవి

వర్తమాన దేశాల ప్రగతిలో ఇదొక విచిత్రమైన దశ ఈ దశలోనే ఆ దేశాలను విలైనంత కాలం ఉంచాలని అగ్రరాజ్యాలు శక్తివంచనా లేకుండా యత్నిస్తున్నాయి.

ఢిల్లీ మహాసభ ముగిస్తే కాని ఫలితాలు స్పష్టంకావు.

గాత్ర సంగీతంలో ఉచ్చారణ ప్రాధాన్యం

గుంటూరు సభలో మంటపాల వివరణ

గుంటూరు, ఫిబ్రవరి 9

గుంటూరు ఫిలిప్పీన్స్ అసోసియేషన్ నిర్వహించిన సంగీత పోటీలో పాల్గొన్న వారికి ఇటీవల ఇక్కడ జరిగిన సభలో ప్రఖ్యాతసంగీత దర్శకుడు శ్రీ మంటపాల వెంకటేశ్వరరావు బహుమతి ప్రదానంచేశారు. శ్రీ మంటపాల ఈసభలో పాల్గొని సంగీతం నేర్చుకోవడంలో అభ్యసించిన గాని లలితసంగీతం తేలికగా అలవడదు అని అన్నారు. పాటపాడునప్పుడు భాషా సద్ధారణ బిగుతుపడకుండాలని, అవి సరిక్షణవల్ల వేలభ్యాసకులవలని, ఒకరిని అనుకరించడమే అభ్యాసంగా పెట్టుకోవడం నష్టంతపోకడలతో మంటపాలు సభికులు రసికులమించిన గాయకులు ముందుకు రావలెనని అట్టిరోజు తన జీవితంలో చూడటమె నిజమైన ఆశాంతి అన్నారు.

ఉదయం శాస్త్రీయ సంగీతం. జానపద సంగీతం లలితసంగీతం వినిపించి సంగీతములో పోటీ జరిగినాయి.

సాయంత్రం బహుమతి ప్రదానసభ సంఘ గౌరవ అధ్యక్షులు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ యస్. రవి అధ్యక్షత వహించారు. సంఘ అధ్యక్షులు శ్రీ పి. వియస్.ఎన్. స్వాగతం చెప్పారు. శ్రీ గుండు కృష్ణమూర్తి పాటలపోటీ నిర్వహణ కార్యక్రమాన్ని వివరించారు.

శాస్త్రీయ సంగీతంలో ప్రథమ బహుమతి శ్రీ కె కేసాప్రదీప్. ద్వితీయ బహుమతి కుమారి పి. శారదకు. జాతీయ సంగీతంలో ప్రథమ బహుమతి కుమారి సి. జయలక్ష్మి. ద్వితీయ బహుమతి కుమారి పి. ఉమాదేవికి. లలిత సంగీతంలో ప్రథమ బహుమతి కుమారి సి. బాలసరస్వతికి. ద్వితీయ బహుమతి కుమారి పి.శారదకు. సినిమా సంగీతంలో ప్రథమ బహుమతి శ్రీ సి. హెచ్. సత్యనారాయణకు ద్వితీయ బహుమతి కుమారి వి. బాలసరస్వతికి లభించినది

గంజాయి దొంగరవాణా నేరంపై 16 మందికి జైలుశిక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 9

స్థానిక తాలూకా పబ్లిక్ మెజిస్ట్రేటు (శ్రీ) రామమూర్తి మదరాసు ఆబ్కారీ ఆక్టుసెక్షను 58కింద సుమారు 20 బస్తాలు అనగా 502 కేజీలగంజాయి కళ్ళిరుయున్నారనే నేరారోపణమీద 16 మందికి 2 నెలలు చొప్పున జైలుశిక్ష విధించారు.

పాసిక్యూషన్ కథనాన్ని బట్టి పట్టిన గోదావరికి చెందిన 19 మంది ఒరిస్సారాష్ట్రంనుండి ఆంధ్రప్రదేశ్‌కు అడవులగుండా గంజాయినిదొంగతనంగా రవాణాచేస్తూయుండగా లక్షవరానికి చెందిన ఫారెస్టరు (శ్రీ) జి భాస్కరరావు ఫారెస్టుగార్డు (శ్రీ) కె.శాంతేశ్వరరావు అడవులలో తనిఖీ నిమిత్తం తిరుగుతూయుండగా యీ 19మంది మూటలను మోసుకొనిపోవుటచూచి అనుమానించి తనిఖీచేయగా గంజాయి కనుగొని వెంటనే 19 మందిని, 20 బస్తాల గంజాయిని స్వాధీనపరచుకొని భద్రాచలంలోయున్న ప్రొహిబిషన్ శాఖకు అప్పగించిరి. అందులో ముగ్గురు తప్పించుకొని పారిపోయినట్లు తెలిసింది. అయితే మిగత 16 మందిని స్థానిక తాలూకా మెజిస్ట్రేటుముందు హాజరుపర్చగా వారికి మెజిస్ట్రేటు శిక్షవిధించారు.

జనగామ హిందీ ప్రేమీ మండలి

జనగామ, ఫిబ్రవరి 9

జనగామ హిందీ ప్రేమీమండలి సర్వసభ్య సమావేశం ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఆంధ్రభాషాభివృద్ధిని ఉన్నత పాఠశాల భవనంలో జరగునట్లు కార్యదర్శి శ్రీ గౌరీపతి రామకృష్ణారావు తెలియచేస్తున్నారు.

రాష్ట్ర సాయి ఆటల పోటీలలో పాల్గొనే మెదక్ జట్టు

నిజామాబాద్, ఫిబ్రవరి 9

హైదరాబాదు లాల్ బహదూర్ స్టేడియంలో ఫిబ్రవరి 16 నుండి 18 వరకు జరగగల రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో మెదకు జిల్లా నుండి పాల్గొనే జట్టుకు నిజామాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ ఎ. వి. రామనాథదేవ్ సెలెక్టరుగాను స్థానిక ఉన్నతోన్నత పాఠశాలా ధ్యాపకుడు శ్రీ కె జె విజయరావు అసిస్టెంటు సెలెక్టరుగాను ఎన్నుకొలబడ్డారు.

ఈ జట్టులో మండి శ్రీయుతులు జ్ఞానేశ్వర్, శంకరనారాయణ, గులాం అహ్మద్, బాలకిషన్‌రావు సి. హెచ్. సత్యనారాయణ, పి. ఎస్. ఆర్. ఇనాందార్, సలావుద్దీన్. కాదిర్, దుర్గారెడ్డి, బాబురావు ఈశ్వరయ్య రఫియుద్దీన్. ఎం. కె. మణి టి గోపాల్. డి. జోసఫ్, ఎ. శామ్యుల్. నారాయణరెడ్డి, వివిధ ఆటల క్రీడలలో పాల్గొంటారు.

మెదకు హైదరాబాదు గ్రామీణ, మహబూబ్‌నగర్, నిజామాబాదు అదిలాబాదు జిల్లాల నుండి మొత్తం 76 మంది రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

పన్నుల వసూళ్ళ వాయిదాకు పోచంపాడు ప్రాజెక్టుముంపు ప్రాంతం ప్రజల అభ్యర్థన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఫిబ్రవరి 9

నిజామాబాద్ జిల్లా, ఆర్మూరు తాలూకాలోని పోచంపాడు ప్రాజెక్టు క్రింద ముంపునకు లోనయ్యే గ్రామాల ప్రతినిధుల పక్షాన గా దేవ్ శ్రీ గ్రామంలో గత శుక్రవారమునాడు జరిగినది పార్టీ మెటు సభ్యుడు శ్రీ యం. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో ఈ క్రింద పేర్కొన్న తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

పోచంపాడుప్రాజెక్టుక్రింద ఈ సంవత్సరము వర్షాకాలం (జూన్ 1968 లో ముంపునకు లోనయ్యే కోజన్ కొత్తూరు, కేశవపురం (తాలూకా ఆర్మూరు) గ్రామ వాసులకు వెంటనే పునరావాసం కల్పించాలి. ఇది సాధ్యంకాని పక్షంలో డామ్ నిర్మాణం తాత్కాలికంగా ఆపివేయాలి (2) పోచంపాడు ప్రాజెక్టు క్రింద మునిగిపోయే భూములు చాలా ఖరీదైనవి. వాటికి ప్రభుత్వం నిర్ణయించిన ధర సరవమైనదికాదు. కాబట్టి ప్రజలకు న్యాయం చేకూర్చడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించి పరిశీలన జరిపించి భూములకు న్యాయసమ్మతమైన ధరలు నిర్ణయించవలెయాలి (3) పోచంపాడుక్రింద ముంపునకు లోనయ్యే గ్రామాల ప్రజలందరికీ ఒకే చోట పునరావాసం కల్పించి తగు సౌకర్యాలు కలిగేలాగుచూడాలి. (4) ఈ ప్రాజెక్టుక్రింద మునిగిపోయే గ్రామాల ప్రజలు నుండి. వారికి సవరపరిహారం చెల్లించేవరకు బకాయిలు వసూలుచేయకూడదు. (5) ఈ గ్రామ ప్రజలమండి వారు గ్రామాలు ఖాళీచేసి వెళ్ళడానికి రెండు మూడు సంవత్సరాలు ముందు నుండి భూమిశిస్తు, తదితర పన్నులు; యింటిపన్నులు; నీజామాసాగర్ టెక్సు మెటు బాకీలు వసూలు చేయరాదు 6) పోచంపాడు ప్రాజెక్టుక్రింద నీటి పారుదల జరుగగల ప్రాంతాలలోని భూములను ఎవ్వరికీ పట్టా చేయకుండా నిలిపివేసి అట్టభూములను, ముంపునకు లోనయ్యేగ్రామాల ప్రజలకొరకు ప్రత్యేకించాలి. (7) ఈ ప్రాజెక్టుక్రింద మునిగే గ్రామాల ప్రజల అభివృద్ధి కార్యక్రమాలు జరుపుకోడానికివీలుగా ఒక ప్రత్యేక బ్యాంకును స్థాపించాలి.

రంగాపురంలో అగ్నిప్రమాదం: 31 గుడిసెలు దగ్ధం

హుజూరాబాదు, ఫిబ్రవరి 9

హుజూరాబాదు తాలూకా, రంగాపురం గ్రామంలో ఈనెల 2వ తేదీ తెల్లవారుజామున సంభవించిన అగ్ని ప్రమాదంలో 31 గుడిసెలు దగ్ధమైనవి. 10వేల రూపాయల ఆస్తినష్టం కలిగింది. ఈ సందర్భంలో స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ అబ్దుల్ ఖాదర్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. వి. మాధవరావు అగ్నిప్రమాదం జరిగిన స్థలానికివెళ్ళి కేసు దర్యాప్తుచేసి 76 మందిని అరెస్టు చేశారు.

హుజూరాబాదు బీచేత సహకార సంఘంలో చీలికలు ఏర్పడటమే దీనికి కారణమని అనుకుంటున్నారు. అరెస్టు చేసినవారిని జామీనుపై విడుదల చేశారు.

కందిగ్రామంలో గీతా జ్ఞానోదయ యజ్ఞం

కందిగ్రామము, ఫిబ్రవరి 9

అఖిలభారత గీతాప్రచార సమితి (శ్రీ) నిరాపాశ్రమము తిరువళికి చెందిన (శ్రీ) రాజయోగి పారిజాబు మహారాజ్ ఈనెల 4 నుండి 7 వరకు సంగారెడ్డి తాలూకాలోని కందిగ్రామంలో గీతా జ్ఞానోదయయజ్ఞము జరిపారు. పామరులను సహితము అర్థమయ్యే విధంగా చిత్రపటములద్వారా భగవద్గీతా రహస్యమును లోకానికి చాటారు.

ఆయన తరువాతి కార్యక్రమము నిజామాబాదులో గలదు.

పండితాపురం అగ్ని బాధితులకు ముఖ్యమంత్రి విరాళం

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 9

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిగారు యెల్లందు తాలూకాలోని పండితాపురం గ్రామంలో అగ్నిప్రమాదానికి గురియైనవారికి వెయ్యిరూపాయలు విరాళమిచ్చారు. ఈసొమ్ములో 188 యిళ్ళు తడి పరికరాలనుకొని కాసనస్థులు శ్రీ సత్యనారాయణ ప్రత్యేకంగా పండితాపురంలో ఏర్పరచిన సమావేశంలో పంచిపెట్టారు. సమావేశంలో మాటాడుతూ విరాళం అందచేసినందుకు ముఖ్యమంత్రికి తన అభినందనలను అందజేశారు.

ఈసమావేశానికి పండితాపురం సర్పంచ్ అధ్యక్షత వహించారు. శ్రీ పి. నాగేశ్వరరావు వందనసమర్పణచేసారు

పాలెంలో కవి సమ్మేళనం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9

ప్రాచ్య కళాశాలల విద్యార్థుల పక్షత్వ పోటీలో గెలుపొందినవారికి ఇటీవల పాలెంలోజరిగినసభలో రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు నగదు బహుమతులను అందజేశారు. రాజధానినుండి విద్యార్థి నత్యవారాయణ పరప్రసాద్‌కు రూ.500 బహుమతి 75 రూపాయలు నల్లగొండనుండి ఎస్. రామానుజాచార్యులకు తీరిరూపాయలు. హైదరాబాద్‌నుండి ఎమ్ నరహరికి 50 రూపాయలు ఇచ్చారు.

స్వల్ప కాలంలో వివిధ రంగాలలో పాలెం గ్రామం సాధించిన అభివృద్ధిని గురించి ప్రశంసిస్తూ శ్రీ రామలింగరాజు ప్రసంగించారు. కలెక్టర్ శ్రీ ఎస్.ఎస్. అచంట జిల్లాకు చేసిన సేవలకు శ్రీరామచంద్రారెడ్డి కాసనప్రభృతులు ప్రశంసించారు. శ్రీ కె. జగన్నాథ రెడ్డి శ్రీ సుబ్రహ్మణ్యం సభలో ఉపన్యసించారు.

అతర్వాత భువన విజయం ప్రదర్శన జరిగింది.

శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ శ్రీ కృష్ణదేవరాయలుగాను, శ్రీ కేశవ పంతులు నరసింహశాస్త్రి అల్లపాని పెద్దన్నగాను డాక్టర్ పాటిబండ మాధవశర్మ నందితిమ్మన్నగాను, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ధూర్జటిగాను శ్రీ ముదిగొండ విరభద్రమూర్తి మాదయగారి మల్లన్నగాను శిలచలమచర్ల రంగాచార్యులు అయ్యలరాజు రామభద్రుడుగాను, డాక్టర్ దివాకర్ల వేంకటావధాని-రామరాజ భూషణుడుగాను శ్రీ ఉత్పలసత్యనారాయణాచార్య పింగళిసూరనగాను శ్రీ సి. వి. సుబ్రహ్మణ్యం- తెనాలి రామకృష్ణుడు గాను. శ్రీ ముదిగొండ శివప్రసాద్-మహామంత్రి తిమ్మరుసుగాను పాల్గొన్నారు.

సీలంసంజీవరెడ్డికి గొట్టిపాటి బ్రహ్మయ్య విందు

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (ఏ.ఎన్ ఎస్)

లోకసభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి గౌరవార్థం రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్న తన నివాసంలో విందు చేశారు.

విందుకు హాజరైన ప్రముఖులలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు కె. విజయభాస్కరరెడ్డి. యస్. చెంచురామానాయుడు వి. సత్యనారాయణరావు తోటరామస్వామి పి. వి. నరసింహారావు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ కలరు.

బొంబాయిలో బస్సుల రాకపోకలు ప్రారంభం

బొంబాయి, ఫిబ్రవరి 9 (పిటిఐ)

గత 10 రోజుల నుండి బొంబాయిలోని విద్యుచ్ఛక్తి సరఫరా కార్మికుల సమ్మె వేడు విరమించుకొన్నారు. ఈ రోజు ఉదయం నుండి తిరిగి సిటీ ట్రాన్స్‌పోర్టు బస్సులు తిరగడం ప్రారంభించాయి. మేనేజ్‌మెంటుకు సిబ్బందికి మధ్య ఉన్నటువంటి వివాదాల పరిష్కారాన్ని మధ్యవర్తుల ద్వారా కానీ లేదా కోర్టు ద్వారా కానీ సిబ్బంది అంగీకరించవలసిందిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ కోరిన మీదట సమ్మె విరమించుకొన్నట్టు బి ఇ ఎస్. టి సిబ్బంది నాయకుడు జార్జి ఫెర్నాండెజ్ పత్రికలలో తెలియజేశారు

బొంబాయిలోని బి. ఇ. ఎస్. టి. సిబ్బందిసమ్మె విరమణ నిర్ణయంపట మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ హర్షం ప్రకటించారు.

బి ఇ. ఎస్. టి మేనేజ్‌మెంటు సిబ్బంది సమస్యలమై మధ్యవర్తిద్వారా వారి సమస్యలను పరిష్కరించుకొనడానికి అంగీకరించినట్టు శ్రీ నాయక్ ప్రకటించారు.

మధ్యవర్తిని నిర్ణయించడంలో వారికి అభిప్రాయం కుదరకపోతే తాను స్వయంగా మధ్యవర్తిని నియమించగలనని శ్రీ నాయక్ అన్నారు.

సోవియట్ నౌకా దళాధిపతి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (యుఎన్ఐ)

భారతదేశంలో 10 రోజుల పర్యటనకు సోవియట్ నౌకా దళాధిపతి అడ్మిరల్ సెర్జీ గార్షకోవ్ నేడు ఉదయం ఇక్కడికి వచ్చారు. పాలం విమానాశ్రయంవద్ద ఆయనకు భారత నౌకా దళాధిపతి వైస్ అడ్మిరల్ చటర్జీ సోవియట్ రాయబారి యస్. యం. కెగోల్ కొద్దిమంది సివియర్ అధికారులు ఘనస్వాగతం ఇచ్చారు.

రష్యన్ నౌకాదళాల ప్రధానాధికారి వెంటవచ్చిన ఏడుగురు సభ్యులలో వైస్ అడ్మిరల్ జియరిన్. రియల్ అడ్మిరల్ యల్ మిజెడ్‌కలరు.

రష్యన్ నౌకా దళాధిపతి ప్రయాణంచేసిన బాలుగు ఇంజన్ల సోవియట్ విమానం నేడు పగలు 11-30 లకు పాలంవిమానాశ్రయానికి చేరింది.

వరంగల్‌లో గ్రామీణ వైద్యుల సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 9

"ఆంధ్రప్రదేశ్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్సు అసోసియేషన్ వరంగల్లు కరీంనగర్ జిల్లాల సర్వసభ్యసమావేశం ఈనెల 11వ తేదీ ఆదివారం పగలు 2 గంటలకు వరంగల్లులో ఆచారపు నరసింగం దేవాలయంలో రాష్ట్రసంఘం కార్యదర్శి డా. జి. జి ధ్యాలభాస్కర శాస్త్రిఅధ్యక్షతన జరుగుతుంది.

రాజీనామా ఉపసంహరణకు చరణ్ సింగ్‌కు ఐక్యసంఘటన సమన్వయ సంఘం విజ్ఞప్తి

లక్నో, ఫిబ్రవరి 9 (యు యన్ ఐ)

రాజీనామా లేఖను గవర్నర్‌కు సమర్పించరాదని ముఖ్యమంత్రి చరణ్ సింగ్‌కు ఐక్యసంఘటన సమన్వయ సంఘం విజ్ఞప్తి చేసింది.

నేడు మధ్యాహ్నం ఇక్కడ జరిగిన సమన్వయసంఘం సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో శ్రీ చరణ్ సింగ్‌కు పై విధంగా విజ్ఞప్తి చేశారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనలేదు. యస్. యస్. పి. ప్రతినిధులు ఆలస్యంగా వచ్చారు. అయితే ఈలోగా సమావేశంలో ఈ తీర్మానం ఆమోదించినట్టు తెలియజేయగా వారు సమావేశం నుండి వాకౌట్ చేశారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ రామ్ ప్రకాశ్ గుప్తా ముఖ్యమంత్రి చరణ్ సింగ్‌తో నేడు ఉదయం జరిపిన చర్చల వివరాలను తెలియజేసిన తరువాతనే సమావేశం ఈ తీర్మానాన్ని ఆమోదించినదని పత్రికా విలేకరులకు చెప్పారు.

(శ్రీ చరణ్ సింగ్ ఇక నిన్నటు రాజీనామా సంకల్పం విరమించుకుంటారని తాము ఆశిస్తున్నామని శ్రీ రామ్ ప్రకాశ్ అన్నారు.

రాష్ట్రమంత్రివర్గంలో తమ ప్రతినిధులను ఉపసంహరించుకున్న మితవాద కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీలు రెండు పార్టీలకు కూడా ఈతీర్మానంలో ఒకవిజ్ఞప్తి చేసారు. ప్రభుత్వ పరిపాలనపరంగా కొనసాగించాలనే దృష్టితోనయినా తిరిగి మంత్రివర్గంలో చేరాలని ఈ రెండుపార్టీలకు విజ్ఞప్తి చేసారు.

(శ్రీ రామ్ ప్రకాశ్ తాను చరణ్ సింగ్‌తో జరిపిన చర్చలను గురించి వివరిస్తూ ఐక్యసంఘటనలో భాగస్వాములైన పార్టీలకన్నిటికి సంతృప్తికరమైన విధంగా ప్రభుత్వం ఇకముందు వ్యవహరించగలుగుతుందన్న నమ్మకం ఇప్పుడు ఈ చర్చల తరువాత తనకు కలిగినదని అన్నారు.

ఐక్యసంఘటన కనీసకార్యక్రమాన్ని తాను వ్యతిరేకించడంలేదని సమన్వయ సాధక సంఘం అధికారాన్ని అధికారాన్ని తాను తిరస్కరిస్తానని చరణ్ సింగ్ చెప్పారని, శ్రీరామ్ ప్రకాశ్ వివరించారు.

కనీస కార్యక్రమాన్ని అంగీకరించవలసిందిగా అనులు చేసే పద్ధతులు రూపొందించడానికి మంత్రుల ప్రవర్తనా నియమావళి రూపొందించడానికి ఏర్పాటుచేసిన ఉపసంఘాల నివేదికలను పరిశీలించడానికి ఒక ఉపసంఘాన్ని ఈ సమావేశంలో నియమించారు.

ఈ సమావేశం మండలాధికారి శ్రీ వి. యస్. యస్. పి. నాయకుడు శ్రీ రఘుబీరాయణసింగ్ నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ ఐక్యసంఘటనవారు పట్టుగా శ్రీ చరణ్ సింగ్ కొనసాగడాన్ని యస్. యస్ పి ఇష్టపడే వ్యక్తిగా నున్నదని ఐక్యసమన్వయ కనీస కార్యక్రమంలోనటి మార్పులకు తమ పార్టీ అంగీకరించదని చెప్పారు.

కనీస కార్యక్రమం అమలు చేయడంలో ప్రభుత్వానికి యస్ యస్. పి కాయకనులా తోడ్పడుతుందని ఈ కార్యక్రమాన్ని నీరుగార్చే ప్రయత్నమేదో జరిగినట్లయితే తమపార్టీ స్వేచ్ఛగా కానీ సభలో తన ఇష్టపూర్తిగా వ్యవహరిస్తుందని చెప్పారు.

కనీస కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రజలకు హామీనిచ్చి ఈ పాతికపక్షాల ఎన్నికయిన తరువాత అమలు చేయకపోవడం రాజకీయమైన అవినీతికి పాల్పడడమేగాక ప్రజలకు ద్రోహంచేసినట్టు కాగలదని ఆయన అన్నారు.

సమన్వయసంఘం చేటిసమావేశంలో నియమించినట్టుగా ఉప సంఘాలు నియమించడం సమస్యను దాటవేయడానికే ఉపకరిస్తుందని ఆయన అన్నారు.

పల్లెసీమ

జీవహింస నిషేధం బిల్లులు

అర్యా,

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 12వ తేదీ ప్రారంభం కానున్నది. లోగడ శ్రీ పి. వెంకటసుబ్బయ్య రాష్ట్రశాసనసభలో 1966వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన "గోమహిషవధనిషేధ బిల్లు"ను 1959లో అప్పటి హోమ్ మంత్రిచే ప్రతిపాదించబడిన మద్రాసు పశువధ నిషేధ చట్టం అంధ్రప్రదేశ్ సవరణబిల్లు"ను జాప్యం చేయకుండా వచ్చే బడ్జెట్ సమావేశంలో అంతిమచర్చ ప్రవేశపెట్టి అమోదించవలసిందిగా ఆమోదించి అమలు పర్చుట ద్వారా తమను సన్మానించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిని అభ్యర్థించుచున్నాను.

రాష్ట్రం నలుమూలలనుండి వివిధ మతాలవారికి మనోభావాలకు ముఖ్యంగా ప్రజాభిప్రాయం అనేదినప్పటికీ, ప్రభుత్వంవారు యింతవరకు శాసనములుచేయకపోవడం దురదృష్టకరమైన సంగతి ఏప్రతిపాదిత బిల్లులపై ప్రజాభిప్రాయ సేకరణకు నిశ్చయించినప్పుడే కాని, ప్రజలు తెలిపిన అభిప్రాయం ప్రకారం శాసనములను రూపొందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై కలదు. ఈ విధి నిర్వహణలో అదర్శప్రాయంగా ప్రవర్తించకపోవడం ప్రజాభిప్రాయమును అధ్యయనం పెట్టని ప్రభుత్వ ధోరణి నిరసించతగినది.

ఆంధ్రప్రదేశ్‌లో కల ప్రజాహిత సంస్థలు అభ్యుదయ భావాలు గల వ్యక్తులు ప్రజాభిప్రాయం ప్రకారం పైన పేర్కొనిన రెండు బిల్లులను సత్వరం శాసనములుగా రూపొందించాలని కోరుతూ ముఖ్యమంత్రికి లేఖలు వ్రాయవలసినదిగా విన్నవించుచున్నాను.

పిలా రామకృష్ణ

కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ జీవరక్షా సంఘం

గుంటూరు

* * *

కవాడిగూడ రోడ్డుదుస్థితి

అర్యా!

కవాడిగూడ నుండి బన్సిలాల్ పేటకు పోవు రోడ్డు చాలా అధ్వాన్నస్థితిలో వున్నది. కొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్డు యిదేస్థితిలో వున్నది.

నెక్కలపై వెళ్ళేవారికి, కనువారికి. అడ్డవారికి రోడ్డు సరిగాలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు కంకరతేలి గుంటలు పడ్డాయి. రాకపోకలకు చాలా కష్టముగా యున్నది దీనికితోడు వీధి దీపాలుకూడా సరిగా లేవు.

కావున అధికారులు వెంటనే తగు చర్యలు గైకొని, రోడ్డును మరమ్మతు చేయాలని కోరుతున్నాను.

యం. కె అంజయ్య

కవాడిగూడ.

* * *

షాద్ నగర్‌లో గోధుమల కొరత

అర్యా!

షాద్ నగర్

యంత్రాలద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతుల అమలుకు రష్యా సహాయం

మద్రాసు, ఫిబ్రవరి 9 (బాలో స్టీ) ఇక్కడ జరిగే అంతర్జాతీయ వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శనలోని సోవియట్ ప్రదర్శన మంటపంలో ఏర్పాటుచేయబడిన ఒక రౌండ్ టేబుల్ సమావేశంలో భారత వ్యవసాయాన్ని యాంత్రికరణ మొనర్చడంలోనూ, ఆయాంత్రికరణ క్రమాన్ని త్వరితపర్చడంలోనూ, ఆధునిక మొనర్చడంలోనూ సోవియట్ ట్రాక్టర్లు, ఇతరవ్యవసాయ యంత్రాలూ చేస్తున్న సహాయాన్ని గురించి, నిర్వహించుతున్న పాత్రను గురించి వివరించారు. ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన కొంతమంది పారిశ్రామికవేత్తలు, సేద్యపు నీటి పారుదల నిపుణులు, ప్రముఖ వ్యవసాయకులు, పత్రికలవారు ఆ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

సోవియట్ ప్రదర్శన మంటపడైరెక్టర్ ఇవాన్ గ్రెచ్‌కో చర్చను ప్రారంభిస్తూ, సోవియట్ ట్రాక్టర్లు, మరమ్మత్తు వ్యవసాయ యంత్రపరికరాలను, నేలను తవ్వే యంత్రాలను, రోడ్డు నిర్మాణ యంత్రాలను ఇతర దేశాలకు ఎగుమతి చేసే ట్రాక్టర్లు ఎక్స్‌పోర్టుసంస్థ కార్యకలాపాలను గురించి వివరించారు. భారతదేశపు నేలమీద సోవియట్ ట్రాక్టర్లు ఎంతవరకు ఉపయోగకరంగా వుంటాయి అనే విషయమైవున్న సందేహాలను నివారించుతూ ఆయన కొన్ని అనుభవాలను ఉదహరించారు. అవి అవి దృఢమైనవిగాను బహుళార్థసాధకమైనవిగాను పేరు పొందాయని ఆయన అన్నారు.

భారతదేశంలోని తమ సహకారులకు అభయమిస్తూ, సోవియట్ ట్రాక్టర్లకు ఇతర వ్యవసాయ యంత్రాలకు మరమ్మత్తులు, విడిభాగాలు విషయమై గట్టిఏర్పాట్లు చేయబడ్డాయని ఆయన చెప్పారు. తమట్రాక్టర్లకువేరెట్లుగావున్న కంపెనీలు చేసే దర్శకపాలను ఏర్పాటుచేశాయని వాటిలో అన్ని విడిభాగాలూ దొరుకుతాయని చెప్పారు. పొలాలలోనే ట్రాక్టర్లకు పర్యవేక్షణ చేసి పెట్టేందుకు సంచార వర్క్‌షాపులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

సోవియట్ ప్రదర్శన మంటపడైరెక్టరు తెల్పిన విషయాలకు తోడుగా మరికొన్ని విషయాలను తెల్పుతూ, ఈ ప్రదర్శనలో సోవియట్ కమ్మరియల్ డైరెక్టరు అయిన దెనిసోవ్, భారతీయ ప్రజలకు ఆసక్తివున్న వ్యవసాయ యంత్రాలనైనా, తదితర యంత్రాలనైనా విక్రయించడానికి సోవియట్ యూనియన్ సంసిద్ధంగావుందని చెప్పారు

ఇటీవల సంవత్సరాలు జరిగిన సోవియట్-భారత వాణిజ్య విషయాలను గురించి ప్రస్తావిస్తూ ఈ ఒడంబడిక మూలంగా ఉభయ దేశాల మధ్య వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. భారతదేశం ఎక్కువ ట్రాక్టర్లను, వ్యవసాయ యంత్రాలను, రసాయనిక ఎరువులను కొనగోరుతోంది. తరువాత డబ్బు చెల్లించే ఏర్పాటుమీద సోవియట్ యూనియన్ యంత్రాలను, ఇతర పరికరాలను విక్రయిస్తుంది. ఈ యంత్రాలను నడిపేవారికీ, సాంకేతిక నిపుణులకు శిక్షణఇచ్చే ఏర్పాట్లు చేయబడ్డాయనికూడా ఆయన పేర్కొన్నారు.

ఖేంకా కంపెనీ ప్రతినిధి అయిన శ్రీ ఖేంకా మాట్లాడుతూ 1963 లో సోవియట్ యూనియన్‌నుంచి 4 కోట్ల రూపాయల విలువగల భూమి తవ్వకపు యంత్రాలు మాత్రమే భారతదేశంలో దిగుమతి చేసుకొనబడగా 1968 లో 35 కోట్ల రూపాయల విలువగల యంత్రాలను దిగుమతి చేసుకోడానికి అవకాశం కలిగిందని చెప్పారు.

వేసనల్ ఇంజనీరింగు కంపెనీ ప్రతినిధి అయిన శ్రీ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో ఉపయోగపడే కాంట్రాక్టర్లలో ప్రతి బాలుగిటిలోనూ ఒకటి సోవియట్ ట్రాక్టరేనని చెప్పారు. భారత వ్యవసాయాన్ని యాంత్రికీకరణమొనర్చడంలో ట్రాక్టర్ల ఉపయోగాన్ని ఆయన ప్రశంసించారు.

దంప భూములలో సోవియట్ ట్రాక్టర్లు ఎంతవరకు ఉపయోగపడుతాయి అనే ప్రశ్న వచ్చింది. సేద్యపు నీటి పారుదల ఇంజనీర్లు శ్రీ అబహోమ్ శ్రీ జాన్ అ ప్రశ్నకు లేవదీశారు. అందుకు కావలసిన మార్పులు ఆ యంత్రాలలో చేయబడ్డాయని వారికి తెలియజేయబడింది.

ఒక పారిశ్రామికవేత్త అయిన శ్రీ మూర్తి ఇనుప ఖనిజాలను తవ్వి కర్మాగారాలకు పైచేరవేసేటప్పుడు మట్టి నుంచి లోహాన్ని వేరు చేసే అయస్కాంతపు ఏర్పాట్లు గలయంత్రాలనుగురించి ఇతర యంత్రాలను గురించి అడిగి తెలుసుకున్నారు. భూమి నిత్తవ్వే యంత్రాలు ఎలా పనిచేస్తాయనే ప్రశ్నకు శ్రీ ఖేంకా జవాబు చెబుతూ భారత జాతీయ బొగ్గు కార్పొరేషను వారు వారు వాటినుపయోగిస్తున్నారనీ చాలా బాగా పని చేస్తున్నాయనీ అన్నారు. వాటికి విడిభాగాలను సమకూర్చే పేటందుకు ఒకకొత్త కంపెనీ నెలకొల్పబడిందని. ఇక ఆ విషయంలో ఎలాంటి చిక్కులూ వుండవని చెప్పారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వారందరికీ సోవియట్ ప్రదర్శన మంటపమంతా చూపబడింది. సోవియట్ సాంకేతిక నిపుణులు కొన్నివ్యవసాయక యంత్రాలూ, భూమిని తవ్వే యంత్రాలూ ఎలా పని చేస్తాయో చూపించారు.

సైనిక అవసరాలకై దక్షిణ కొరియాకు అమెరికా సహాయం

పదికోట్ల డాలర్లకై పార్లమెంటుకు జాన్సన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఫిబ్రవరి 9

దక్షిణ కొరియాకు సైనికసహాయం పెంచడానికి పదికోట్ల డాలరు అధికంగా వెంటనే కేటాయించాలని ప్రెసిడెంట్ జాన్సన్ నేడు అమెరికా పార్లమెంటును కోరారు.

ఉత్తర కొరియానుండి ప్రమాదం ఏర్పడినందువల్ల దక్షిణ కొరియాకు సహాయం విలయినంత పెంచాలని జాన్సన్ తన సందేశంలో కోరారు.

ఉత్తర రాష్ట్రాలలో మైనారిటీ భాషా వర్గాలకు సౌకర్యాలు

ప్రభుత్వాలు వివరాలను ఇవ్వడంలేదని విమర్శ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9 (యు.యన్.ఐ) మైనారిటీ భాషల వారికి, తమ మాతృభాషలో విద్యనభ్యసించడానికై వివిధ రాష్ట్రాలు ఎంతవరకు సౌకర్యాలు చేసినది నిర్ణయించడానికై అవసరమైన వివరాలను ఉత్తరదేశంలోని కొన్ని రాష్ట్రాలు అందజేయలేదని, మైనారిటీ భాషల కమిషనర్ ఆరోపించారు. ఈ రాష్ట్రాలలో, పంజాబ్, జమ్మూ-కాశ్మీర్ లు ఉన్నాయి.

మైనారిటీభాషావర్గాలకుసౌకర్యాలు పెరిగినదీ తగ్గినదీ నిర్ణయించడానికై ఆ వివరాలు అవసరమని కమిషనర్ అన్నారు.

ఈసారి పంటచేతికి రావడంతో ఇండియాకు ఆహారకొరత తీరినట్లే

ప్రెసిడెంట్ జాన్సన్ ఆశాభావం

వాషింగ్టన్, ఫిబ్రవరి 9 (రాయిటర్)

భారతదేశం చరిత్రలో పూర్వం ఎన్నడూ ఎరుగనంతగా ఈ దేశంలో ఈ సంవత్సరం ఆహారధాన్యాలు పండిస్తున్నారనీ. ఈసారి పంటచేతికి రావడంతో ఆహారరంగంలో అభివృద్ధికి గట్టి ప్రాతిపదిక ఏర్పడుతుందని ప్రెసిడెంట్ జాన్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇండియా, పాకిస్తాన్, టర్కీలకు సహాయం చేయడానికై 70 కోట్ల 60 లక్షల డాలర్లు కేటాయించాలని కోరుతూ అమెరికా పార్లమెంటుకు ఇచ్చిన సందేశంలో జాన్సన్ పై విధంగా ప్రకటించారు.

కాశ్మీర్ ప్రతిపత్తిలో మార్పులేదని చవాన్ స్పష్టీకరణ

జలంధర్, ఫిబ్రవరి 9 (యు ఎన్.ఐ)

ఎట్టి పరిస్థితులలోను కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమేనని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై. బి చవాన్ స్పష్టం చేశారు. స్థానిక సరిహద్దు రక్షణ దళాల ప్రాంతీయ కేంద్ర కార్యాలయం వద్ద పత్రికా విలేకరులు గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

అసలు కాశ్మీరు సమస్య అన్నదే లేదని ఆయన అన్నారు. మనదేశంలో కాశ్మీర్ రక్షణకై కొన్ని వేల మంది తమ రక్తాన్ని ధారపోశారని, కాశ్మీర్ భారతదేశంలో ఒక రాష్ట్రం అన్నటువంటి విషయంపై భిన్నాభిప్రాయాలు లేవని భారతదేశంలోని 60 కోట్లమంది ప్రజల అభిప్రాయం కూడాఅదేనని, కాశ్మీర్ ప్రతిపత్తిలో మార్పులేదని శ్రీ చవాన్ వ్యక్తం చేశారు.

నిజామాబాద్ జిల్లా ఆటల పోటీలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, ఫిబ్రవరి 9

నవీపేట మహాదయిక్ ఆద్వర్యాన జిలా టోర్నమెంట్సు గతవంవత్సరంలాగే ఈ నెల 16వ తేదీనుండి జరుగుతాయనీ. కబ్బడి, వాలిబాల్, బ్యాట్ మింటన్ పోటీలలో పాల్గొనగోరే టీములు సమాదయిక్లబ్ కార్యదర్శికి వెంటనే తెలియపరచాలని ఒక ప్రకటనలో చెప్పారు.

బ్రిటన్ వాణిజ్యం తగ్గుదల

లండన్, ఫిబ్రవరి 9 (ఎ.పి)

1967 సంవత్సరం చివరి మూడు మాసాలకాలంలో బ్రిటన్ వాణిజ్యం ఎన్నడూ లేనంత తక్కువ స్థాయికి తగ్గిపోయినదని వాణిజ్య వ్యవహారాలశాఖ వారు నేడు ప్రకటించినది.

వాణిజ్యం తగ్గుదలకు పౌండ్ విలువ తగ్గింపు, రేవు కార్మికుల సమ్మె ప్రధాన కారణాలని పేర్కొన్నారు.

ఒకనాటి రంగాశిష్యుడు నేడు ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (యు.ఎన్.ఐ)

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఒకప్పుడు ప్రొఫెసర్ యన్.జి. రంగా అంతేవాసి.

శ్రీ యన్.జి. రంగా 1926-30 మధ్యకాలంలో మద్రాసు పచ్చయప్ప కళాశాలలో చరిత్ర అర్థశాస్త్ర విభాగప్రధానాధ్యాపకులుగా ఉన్నప్పుడు అన్నాదురై ఆయన వద్ద విద్యార్థిగా ఉన్నారు.

శ్రీ యన్. జి. రంగా తాను వ్రాసిన ఆత్మకథలో పై విషయం వెల్లడించారు.

కొండప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలి

అఖిలపక్ష మహాసభ తీర్మానం

షిల్లాంగ్, ఫిబ్రవరి 9 (పిటిఐ)

అస్సామ్ పునర్ వ్యవస్థీకరణపై ప్రభుత్వాన్ని నిర్ణయాన్ని వెంటనే అమలు పరచాలని పర్వత ప్రాంతాల వాయకుల అఖిలపక్ష మహాసభ కార్యాచరణ మండలి కోరింది. గారోకొండలలోని తురాలో రెండురోజులపాటు జరిగిన పర్వత ప్రాంతాల వాయకుల అఖిలపక్ష మహాసభలు మొన్న సమాప్తమైనవి.

జరుగబోయే పార్లమెంటు సమావేశాలలో కొండప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగాగానిగమిస్తూ ఒకబిల్లును ప్రవేశపెట్టాలని కార్యాచరణమండలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

డిసెంబర్ లో మండలి సమావేశం తర్వాత అస్సాంలో ఏర్పడిన పరిస్థితులపై చర్చలు జరిగినట్టు నేడు విడుదల చేసిన ఒక తీర్మానంలో పేర్కొన్నారు. డిసెంబర్ 29వ తేదిన ప్రధాని ఇందిరాగాంధీ జోర్హాట్ లో చేసిన ప్రకటన దృష్ట్యా చర్చలు జరిగినట్టు వెల్లడి చేశారు. అస్సాం అస్సామీయులకే అంటూ జనవరి 24వ తేదిన అస్సాంలో జరిగిన సమ్మె అమాయకులపై జరిపిన లూటీలు. మైనారిటీలయిన ఇతర ప్రాంతాలపై జరిపిన దౌర్జన్యాలు జాతీయ పతాకాన్ని అపవిత్ర పరచడం గురించి ఖండించారు.

అస్సాం కమలలోని రాజకీయ వాయకుల "అస్సామ్ అస్సామీయులకే" అన్నటువంటి అభిప్రాయం వలన ప్రస్తుత పరిస్థితులు ఏర్పడినవని అందుకు ప్రస్తుతఅస్సామ్ ముఖ్యమంత్రి కూడా బాధ్యులేనని. కార్యాచరణ మండలి ఆరోపించింది. తమ ఇష్టానుసారం దుండగులు గంటల తరబడి మైనారిటీల ఆస్తులకు నష్టం కలిగిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకొనకుండా మైనారిటీల ధనరక్షణ కల్పించకపోవడం పట్ల మండలి తీవ్ర నిరసన ప్రకటించినది.

ప్రపంచ బ్యాంకు కొత్త అధ్యక్షుడుగా రాబర్ట్ మెక్‌నమరా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

త్వరలో అమెరికా రక్షణమంత్రి పదవినుండితప్పుకోబోతున్న రాబర్ట్ మెక్‌నమరా వచ్చే మే నెలలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షపదవి స్వీకరిస్తారు.

త్వరలో వియత్నాంపై విరమించాలని హనోయ్ యత్నం?

లండన్, ఫిబ్రవరి 9 (యు. పి. ఐ)

వియత్నంలో ఎక్కువగా సైనిక విజయాలను పొందిచడం, ఒకేసారి పోరాటాన్ని విరమించి చర్చలను పొగించడం లక్ష్యంగా పెట్టుకొని హనోయ్ ఇటీవల కొరియన్ చాడులను జరిపించినదని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

హనోయ్ ఈవంపత్వరమే యుద్ధాన్ని పరిసమాప్తం చేయాలని అనుకొంటున్నట్టు పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

దీర్ఘకాల పోరాటం సాగించాలన్న హోచిమిన్ ప్రభుత్వ విధానంలో ఇది పెద్దమార్పు.

దీర్ఘకాల పోరాటాన్ని, వైమానిక యుద్ధాన్ని సాగించడం అరిష్టదాయకమని. అదువల్ల వెంటనే సమస్యను తెల్పివేసుకోవాలని ఒకవర్గం పట్టుదల వహించిన కారణంగా ఉత్తర వియత్నామ్ వాయకులు ఇటీవలవిధానాన్ని మార్చుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్టు ఇక్కడ భావిస్తున్నారు.

వియత్నాంగుకు మరికొన్ని విజయాలు

విన్‌లాంగ్ : రాష్ట్రరాజధాని

సైగాన్: విన్‌లాంగ్ మెకాంగ్ డెల్టా ప్రాంతంలోని వాలుగవ పెద్ద ప్రాంతం నిరామయమై, ఇప్పుడు శిథిలావస్థలో ఉన్నది.

వారంరోజుల క్రితం వరకు ప్రశాంతంగా ఉన్న మెకాంగ్ డెల్టాసీటీనుండి వేలాది సంఖ్యలో జనం ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. తక్కువ సంఖ్యలో ఉన్న దక్షిణవియత్నామ్ సైనికులను, అమెరికా సైనికులను సులభంగా తరిమివేసి వియత్‌కాంగ్ దళాలు పట్టణంలో చాలాభాగం ఆక్రమించుకొన్నారు. పోరాటఫలితంగా 60మందికి పైగా పౌరులు మరణించారు. 2500మందిగాయపడ్డారు.

సైగాన్ నగరంలో వీధి పోరాటం కొనసాగుతూనే ఉన్నది. నగర కేంద్ర ప్రాంతంమట్టుకు ప్రశాంతంగా ఉన్నది.

సైనీయులు ఉండే చోలాన్‌లో గెరిల్లాలు విస్తృత ప్రాంతాన్ని స్వాధీనపరచుకొన్నారు.

సైగాన్‌లోని కొమ్మిది మండలాలలోనూ ఆరు మండలాలలో గెరిల్లాల ఆధిపత్యం ఉన్నది. నగరంలో మొత్తం మీద 700 నుండి వెయ్యిమంది గెరిల్లాలు ఉన్నట్టు అమెరికన్ వర్గాల అంచనా.

హ్యూ పట్టణానికి రెండు మైళ్ళ దూరంలోని ఒక స్థావరం నుండి పడుతున్న అమెరికన్ మెరైన్ దళాన్ని వియత్కాంగ్ సైనికులు హతమార్చగలిగారు.

ప్రాథమికోపాధ్యాయుల మహాసభలు నేడే ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైద్రబాద్ ఫిబ్రవరి 9

రేపుమధ్యాహ్నం 3-30లకుఇక్కడ ప్రారంభంకానున్న 8వ అఖిల భారత ప్రాథమికోపాధ్యాయుల మహాసభకు హాజరుకావడానికి 3500 మంది ప్రతినిధులు నగరానికి చేరుకొన్నారు. మిగతా ప్రతినిధులు (5500 మంది) రేపోమాపో వస్తారని మహాసభ అర్గనైజర్లు భావిస్తున్నారు. ఈ మహాసభలకు ప్రతినిధులు వచ్చే ప్రాథమికోపాధ్యాయులకు 25స్కూలు భవనాలలో వసతి చూపారు.

రేపు ఇక్కడ ప్రారంభమయ్యే ప్రాథమికోపాధ్యాయుల మహాసభకోసారిమిషన్ నివేదికను నివేదిక సిఫార్సుల అమలు గురించి చర్చిస్తుంది.

జీతమనస్సులతో నిండిఉన్న బాలలను ప్రక్రమమార్గంలో పెట్టవలసిన భాధ్యత ప్రాథమికోపాధ్యాయుల మీద ఉన్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ మాజీరాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్ ప్రాథమికోపాధ్యాయుల మహాసభకు సందేశం పంపారు. బాల బాలికలలో నిజాయితీ, క్రమశిక్షణ క్రమశిక్షణ పెంపొందడానికి ఉపాధ్యాయులు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నామన్నారాయన.

రీజనల్ రీసర్చ్ లేబరోటరీ

(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్)

టెండర్-నోటీస్

1-4 68 నుండి ఒక సంవత్సరం కాలానికి దిగువ తెల్పిన లోడింగ్, రవాణా అన్ లోడింగ్ పనికి పి. డబ్ల్యు. డి, ఎమ్. ఇ. ఎస్. ఆమోదించిన బోనఫైడ్ రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

(1) మౌలాలి రైల్వే స్టేషన్‌నుండి లేబరోటరీ ఆవరణకు బోగ్గు.

(2) లేబరోటరీనుండి; హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలోని కొనుగోలుదారులకు కోల్ సైట్.

(3) లేబరోటరీనుండి సికింద్రాబాద్‌లోని రైల్వే వాగన్లలో కోల్ పైట్ లోడింగ్ ఫారానికి రు. 2/- చెల్లించిన టెండర్ ఫారాల అమ్మకానికి ఆఖరు తేది: 23-2-1968 పూర్తిచేసిన టెండర్లు 24-2-1968 మధ్యాహ్నం 3-00 గంటల వరకు తీసుకోబడును. పూర్తి వివరాలు లేబరోటరీ కార్యాలయం నుండి పొందవచ్చును.

(పి. కె. గోఖలే)

అసిస్టెంట్ ఆఫీసర్,

రీజనల్ రీసర్చ్ లేబరోటరీ

హైద్రాబాద్.

SABA

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజా పనుల శాఖ

ప్రాజెక్టు విభాగం మెకానికల్ సర్కిల్

శ్రీశైలం ప్రాజెక్టు

టెండర్ నోటీస్ నెం: టి పి 36/68

దిగువ తెల్పిన వస్తువుల సరఫరా చేయుటకు గాను సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు వారు కుడివైపు శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని కార్యాలయంలో 1-3-68 మధ్యాహ్న 3-00 గంటల వరకు సీల్డు టెండర్లు తీసుకొని అదే రోజు సాయంత్రం 4 00 గంటలకు తెరుస్తారు.

వరుస నెంబరు	సరఫరా వర్గం	ధరావతు మైకం	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు
1.	36 ఎమ్. ఎమ్. లేదా 40 ఎమ్. ఎమ్. ఎమ్. ఎస్. కౌండ్స్	2| 375	రు. 5-15
2.	20 ఎమ్. ఎమ్. ఎమ్. ఎస్. కౌండ్స్		

టెండర్ డాక్యుమెంట్ల సరఫరాకు దరఖాస్తులు, వర్క్‌షాప్ అసిస్టెంట్ టు సూపరింటెండింగ్ ఇంజనీర్ (మెకానికల్) శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ పోస్టు, కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు అడ్రసు చేయవలెను. పైన పేర్కొన్న ప్రకారం టెండర్ ఖరీదు, ఏ పరిస్థితుల్లోను వాపసు ఇవ్వనట్టి, బ్యాంక్ డ్రాఫ్టు రూపంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాంచి శ్రీశైలం ప్రాజెక్టు చౌక్‌షిప్ బ్రాంచి పైన పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, శ్రీశైలం ప్రాజెక్టు వారి పేర. వారి పదరు డ్రాఫ్టు దరఖాస్తు వెంట జతపరుచవలెను. మరే ఇతర విధమైన చెల్లింపులు అంగీకరించరు.

నోటు:- శ్రీశైలం ప్రాజెక్టు సివిల్ ఇంజనీర్ లో రు. 50,000/- స్టాండింగ్ డిపాజిట్ వుండి బాండు వ్రాసి యిచ్చిన టెండరుదార్లు మాత్రమే పేర్కొన్న ధరావతు మైకం 2/3 డిపాజిట్‌కు అమోదించెదరు.

సం: ఎస్. జి. మాధవన్

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు.డి. మెకానికల్ సర్కిల్,

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, కర్నూల్ జిల్లా ఆం.ప్ర.

ఆకాశవాణి

ఆదివారం 11-2-1968

హైదరాబాద్-ఎ

405.4 మి 740 కిలోసై
89.42 మి 3355 కిలోసై
ఉ: 6-30 నుండి 7-45 వరకు
42.02 మి 7140 కిలోసై
ఉ: 8-00 నుండి 8-30 వరకు
(30,86 మి 97,20 కిలోసై)
మ: 11-45 నుండి 12-05 వరకు
మ: 12-30 నుండి 2-30 వరకు
62.50 మి 4800 కిలోసై
సా: 5-55 నుండి రా: 10-40 వరకు
ఉ: 6-30వందేమాతరం మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-40ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (విజయవాడ నుండి కిలె) 7-30 అమర వాణి సంస్కృతకార్యక్రమము 7-45 సూక్తిముక్తావళి 7-50 బజారు ధరలు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 జయలక్ష్మి సంతాసం గాత్రం; 9-30 కాశావరణ సూచన, ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కిలె) 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00వాతావరణ సూచన, చిత్రసీమ. 2-15బాలవినోదం పిల్లల కార్యక్రమం 3-00 బాటిక (విజయవాడ నుండి కిలె) 4-00 ప్రసార సమాప్తి.

సా: 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) హైదరాబాద్ కడపటి, మాత్రమే 6-25ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 6-30 వ్యావహారిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 లలిత సంగీతం 7-45 ఆహార పదార్థాలు వాడు-చేడు ప్రసంగం 7-55 విరామ సంగీతం 8-10 విరామ సంగీతం 8-15 ఈ మాసపుపాట, వి. వసంత 8-20 నగరవాణి నగరంలో ఈ వారం 8-30 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు [illegible] నుండి కిలె 9-45 వేద సుబ్బారావు, మృగధం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10 40 వాతావరణ సూచన [illegible] ప్రసార సమాప్తి.

కడప

[illegible] ఆంగ్లములో వార్తలు [illegible] 10 40 వరకు

కడప వారములు మర్తేసు

సా: 5-55 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

822.6 మి 980 కిలోసై
సా: 5-55 నుండి రా: 10-40వరకు

హైదరాబాద్-బి

288 మి (1060. కిలోసై)
మ: 2-00 చిత్రపటపాటలు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మగం సంగీత 2-30 బర్సోంకేలిదే 3-00 ప్రసార సమాప్తి.

8-00 వర్గం హిందీలోకదంబ కార్యక్రమము 8-30 అమీర్ ఖాన్: గాత్రం 9-00 మగం సంగీత 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మి (840 కిలోసై)
ఉ:6-00వందేమాతరం, సుప్రభోదయం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 బజారు ధరలు 6-52 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (సీనియర్లకు) 7-30 అమర వాణి (హైదరాబాద్ నుండి కిలె) 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బొమ్మ కిల్లు 9-15 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి కిలె) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా: 3-00 కల్యాణి బాటిక 4-00 ప్రసార సమాప్తి.

5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు6-05 ప్రాంతీయ వార్తలు 6-15 భీష్మ నిర్యాణం కథా కాలక్షేపం 6-30 ఉభయకుశలోపరి 6-50 తెలుగుపాట 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు 7-45 పరవళినోదిని-సమస్యాపూరణం 8-00 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం 8-15 స్వాతంత్ర్యోద్యమము 8-25 విరామ సంగీతం 8-30 చలపల్లి కృష్ణమూర్తి: గాత్రం 9-00 ఆంగ్లములో వార్తలు [illegible] నుండి కిలె 9-30 హైదరాబాద్ వలె 10 30 ఆంగ్లములో [illegible] 10 35 జనగణమన, ప్రసార సమాప్తి.

వార్షిక ప్రణాళికపై అభిప్రాయ భేదాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

1969-70 సంవత్సరానికి వార్షిక ప్రణాళిక స్వరూపాన్ని నిర్ణయించడంలో ప్రణాళిక సంఘానికి ఆర్థిక మంత్రిత్వశాఖకు మధ్య ఉత్పన్నమైన భేదాభిప్రాయాల్ని ఇటీవల జరిగిన ప్రణాళిక సంఘ సమావేశం తొలగించలేకపోయింది.

ఎక్కువ మొత్తాల్ని కేటాయించటం అవసరమైనా జాతీయ ఆదాయం బడ్జెట్‌లో అందుకు అవకాశం కల్గించలేని స్థితిలో వున్నదన్న విషయంతో ఏకీభవిస్తున్నామని అయినప్పటికీ ఈ యేడాది ముత్తానికి సరి సమానంగా నైనా పనిచేయే డాది ప్రణాళికను అమలు పరచటానికి కేటాయించటం అవసరమని ప్రణాళికా సంఘంవారు వాదిస్తున్నారు. జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో ఈ విషయాన్నే రాష్ట్ర ముఖ్యమంత్రులు వెల్లడించి ఉన్నారు. అయితే ఆర్థిక మంత్రిత్వశాఖ ఈ విషయంలో ప్రణాళికా సంఘంలో ఏకీభవించడంలేదు. వనరులను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక కుదించటం అవసరమని బడ్జెట్ స్థితి మెరుచయ్యే సూచనలు కన్పిస్తున్నాయనీ, పరిస్థితి రోజురోజుకు సమస్యలు [illegible] తున్నాయనీ, విదేశాల నుంచి ఏమేమి సహాయం లభిస్తుందనుకోటానికిగూడా వీలులేకుండా ఉందని ఆర్థిక మంత్రిత్వశాఖ వాదిస్తున్నది.

అమెరికా బంగారం నిల్వలు తగ్గుదల

న్యూయార్క్, ఫిబ్రవరి 9 (ఎ.పి.)

అమెరికా ఖజానా బంగారంనిల్వలు గతవారం 10కోట్ల డాలర్ల విలువ మేర పడిపోయాయి. గత 31 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత తక్కువ స్థాయికి నిలువలు పడిపోయినట్టు న్యూయార్క్ రిజర్వుబ్యాంక్ ప్రకటించినది.

ఫిబ్రవరి 25వ తేదీన సమైక్యతా దినం

మితవాద కమ్యూనిస్టుపార్టీ సభ నిర్ణయం

[illegible]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పరిశ్రమలశాఖ,

ఉపాధికల్పనా పథకాలు

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్

దిగువ తెల్పిన వాటిని సరఫరా చేయుట, ఉత్పత్తిదార్లు, లేదా వారి అమోదిత ప్రతినిధులు, లేదా డీలర్ల నుండి. అసిస్టెంట్ డైరెక్టర్ (ఉపాధి కల్పనా పథకాలు) ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్ వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. టెండర్ నెం: 283/ఇఎస్ ఐ/68. ఫైలట్గా పథకానికి క్లిఫ్ ఫిక్సింగ్ మిషన్లు, పవర్ ప్రెస్ అండ్ డైస్.

2. టెండర్ నెం: 6210/ఇఎస్ ఐ/68. ముద్రణాలయానికి కావలసిన చేతితో నడిపే ప్రూఫింగ్ మిషన్ లెడ్ అండ్ రూల్ కటిగ్ మిషన్, పెద్ద గ్యాలీలు, అల్యూమినియం. లాకప్ ఫ్రేమ్స్, రూలింగ్ మిషన్ చేతితో నడిపేది, టెపులు మొదలగునవి మరియు బటన్ వెస్టు, కార్డుబోర్డు. మారిబుల్ పేపర్ మొదలగు ముడిపదార్థములు.

3. టెండర్ నెం 5981/ఇఎస్ ఐ/67. టెలరింగ్ పథకానికి కావలసిన లాంగ్ క్లాత్, మల్ మల్, మిషన్ మాదులు. ఎంబ్రాయిడరీ థ్రెడ్స్, ఎంబ్రాయిడరీ టెమ్ప్లు మొదలగునవి.

4. టెండర్ నెం: 11/68. వి. ఐ. ఆర్. వైర్ రిపేర్స్, క్లిప్స్, స్విచ్‌లు. పరికరాలు, జి. ఐ. పైపులు, బోల్డరింగ్ టేన్ టెంచనీ.

వైర్ మెష్ అండ్ ప్లాటింగ్ వృత్తులకు వోల్ట్ మీటర్లు, ఆమిటర్స్, వేరియబుల్ రెసిస్టెన్స్, ఎర్త్ మీగర్, ఎలక్ట్రిక్ టెస్ట్ మోటార్స్, పోస్టాఫీసు బాక్స్, మీటర్ బిడ్జి రెసిస్టెన్స్ బాక్స్ మొదలగునవి

5. టెండర్ నెం: 497/ఇఎస్ ఐ/68. ఫైల్ పాడకమ్ ఎక్సర్ సైజ్ నోట్ పుస్తకాల పథకానికి కావలసిన మిల్ బోర్డు, వైట్ లేపు, బాక్సు పేపర్, వైట్ క్రేడ్ క్లు మొదలగునవి.

మిషన్, కావలసిన మొత్తం కొటేషనులను వివరణాత్మకమైన స్పెసిఫికేషన్ చూపే ప్రతి టెండర్ ఎంక్వయరీకి టెండర్ షెడ్యూల్ దరఖాస్తుపైన దిగువ తెల్పిన వారినుండి పొందవచ్చును ప్రతి టెండర్ షెడ్యూల్ ఖరీదు రు: 2/- స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా దాని బ్రాంచీలలోను, ప్రభుత్వ ట్రెజరీలోను లేదా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా దిగువ తెల్పిన అకౌంటు పద్దు క్రింద చెల్లించవలెను

"XXIX INDUSTRIES (B) COTTAGE INDUSTRIES EMPLOYMENT SCHEMES IN THE TWIN CITIES TOWARDS COST OF TENDER SCHEDULE OF EMPLOYMENT SCHEME.

టెండర్ డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తుకు ఒరిజినల్ చలాన రసీదు తప్పక జతపరుచవలెను.

"టెండరు పేరుతో..... సరఫరాకు టెండర్" అని పేర్కొని సీల్డు కవరులోనూ పేర్కొని టెండరు 22-2-68 మధ్యాహ్నం 3-00 గంటలలోపు యీ కార్యాలయానికి అందజేయవలెను. సదరు టెండరు అదేరోజు మధ్యాహ్నం 3-30కు తెరుస్తారు. ఏ కారణం చూపక ఏ టెండరయినా లేదా అన్ని టెండర్లు లేదా కొంత భాగం నిరాకరించే హక్కు దిగువ సంతకంచేసిన వారు గలిగి యున్నారు.

(సం) ఎస్. అజ్మతుల్లా

అసిస్టెంట్ డైరెక్టర్

(ఉపాధికల్పనా పథకాలు)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పరిశ్రమల శాఖ,

ఉపాధికల్పనా పథకాలు,

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్: హైద్రాబాద్ (ఆంధ్ర)

దిగువ తెల్పిన వస్తువుల సరఫరాకు ఉత్పత్తిదార్ల నుండి లేదా వారి అమోదంపొందిన ప్రతినిధులు లేదా డీలర్ల నుండి. అసిస్టెంట్ డైరెక్టర్ ఉపాధి కల్పనా పథకాలు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ హైదరాబాద్ వారిచే సీల్డుటెండర్లు కోరబడు చున్నవి.

టెండర్ నెం: 100/ఇఎస్ ఐ/68
తేదీ 9-2-68

కరుగేటెడ్ కార్డ్‌బోర్డు పాక్సుల తయారీ పథకానికి కావలసిన ప్లాటన్ పంచింగ్ మిషన్, కరుగేటెడ్ కార్డ్‌బోర్డు షీట్లు, స్ట్రాబోర్డు. స్టిచింగ్ కాయిల్స్, తెల్ల కాగితం. పాలిష్ మారబుల్ పేపర్ ఉపయోగించిన కార్టన్స్, సి. సి. బి. రోల్స్ మొదలగు ముడిపదార్థములు,

కావలసిన వస్తువులు, పరిమాణపు వివరణాత్మకమైన స్పెసిఫికేషన్ చూపే టెండర్ ఎంక్వయరీకి టెండర్ షెడ్యూల్ కొనుటకు నిబంధనలు. మొదలగువాటిని దరఖాస్తుపైన దిగువ తెల్పిన వారి నుండి పొందవచ్చును. టెండర్ షెడ్యూల్‌కు ఖరీదు రు: 2/- స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ లేదా దాని బ్రాంచీలలోను ప్రభుత్వ ట్రెజరీ మరియు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో దిగువపద్దు కింద చెల్లించవలెను.

"XXIX" INDUSTRIES (B) COTTAGE INDUSTRIES. EMPLOYMENT SCHEMES IN THE TWIN CITIES TOWARDS COST OF TENDER SCHEDULE OF EMPLOYMENT SCHEMES.

టెండర్ డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తుకు ఒరిజినల్ చలాన రసీదు తప్పనిసరిగా జతపరుచవలెను.

"టెండర్ పేరుతో..... సరఫరాకు టెండర్" అని పేర్కొని సీల్డు కవరులోపుంచి పైనకూడా పేర్కొని టెండరు: 22-2-68 మధ్యాహ్నం 3-00 గంటలలోపు యీ కార్యాలయానికి అందజేయవలెను. సదరు టెండరు అదేరోజు మధ్యాహ్నం 3-30కు తెరుస్తారు. ఏ కారణం చూపక ఏ టెండరయినా లేదా కొంత భాగం లేదా పూర్తిగాను లేదా అన్ని టెండర్లు నిరాకరించేహక్కు దిగువ సంతకం చేసినవారు గలిగియున్నారు.

(సం) ఎస్. అజ్మతుల్లా

అసిస్టెంట్ డైరెక్టర్

(ఉపాధికల్పనా పథకాలు)

కార్యదర్శి కార్యాలయం

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది: 8-2-1968

వాయిదా వేసిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం, చార్మినార్ కార్పొరేషన్ హాలులో 1968 ఫిబ్రవరి 12,13,14,15 తేదీలు మధ్యాహ్నం 3-00 గంటలకు జరిపి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1968-69 బడ్జెట్ అంచనాల గురించి స్థాయీ సంఘం సిఫార్సుల పరిశీలన.

(మేయర్ ఆజ్ఞానుసారం)

కార్యదర్శి

ఎమ్.పి.హెచ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భవనములు మరియు రహదార్ల నిర్మాణశాఖ

టెండర్ నోటీసు

నం: D6/22/67 తేది: 5-2.68

దిగువ మదవారిచేపబడిన పనులకు సీలుచేసిన టెండరు రిజిష్టరైన 'ఏ' క్లాసు కంట్రాక్టరు మరియు తత్సమానమైన కంపెనీలవద్దనుండి నిర్ణీత ఫారములలో కోరబడుచున్నవి. కంట్రాక్టర్లు తమ టెండర్లను మాపరిటెండింగ్ ఇంజనీరు, ఐ.యస్.ఐ. పర్కిలీ, ఏ.సి గార్డ్సు, హైదరాబాదు-4 నందుగల వారి ఆఫీసునకు తేది: 28-2-68 సాయంత్రము 3-00 గంటలలోగా పంపవలయును. మరియు టెండర్లు అదేరోజున సాయంత్రము 3గంటలకు పోజరైన టెండరుదార్ల లేక వారి ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

టెండరు పత్రములకొరకు దరఖాస్తులు తేది. 15-2-68 వరకు తీసికొనబడును. మరియు టెండరు పత్రములు తేది: 19-2-68 నుండి 21-2-68వరకు ఇవ్వబడును.

పనులకు రిజిష్టరైన కంట్రాక్టర్లు మరియు ఫరములు మాత్రమే దరఖాస్తులు పంపవలయును.

వ. సం	పని పేరు	మదింపు పనివిలువ	ఇ.యం.డి మొత్తము	టెండరు పత్రముల ధర	టెండరు పత్రము అమ్మబడు స్థలము	ఇ.ఇ (ఆర్ అండ్ బి) కర్నూలు
1.	కర్నూలుజిల్లా ఆదోని యందుగల 50పడకల ఇ.యస.టి బిల్డింగ్, స్టాఫ్ క్వార్టర్లలో మరియు ఆవరణలో ఎలక్ట్రిక్ వైరింగ్ చేయుట.	60,000	1500	20-40	ఎ/(మూడు) పూర్వపు పట్టి	ఇ.ఇ (ఆర్ అండ్ బి) కర్నూలు

సంతకము చేయునది

(జాఫర్ మొహిద్దీన్)

సూపరింటెండింగ్ ఇంజనీరు,

రహదార్లు మరియు భవనముల శాఖ, ఇ.యస్.ఐ పర్కిలీ,

హైదరాబాద్-4

ప్రెసిడెంట్ జాన్సన్‌తో బ్రిటిష్ ప్రధాని చర్చలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 9 (రాయిటర్)

వియత్నామ్ యుద్ధం, రక్షణ, ఆర్థిక రంగాలలో బ్రిటన్ ఎదుర్కొంటున్న సమస్యలపై సవివరమైన చర్చలుజరిపే నిమిత్తం బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ వేడిక్కడ ప్రెసిడెంట్ జాన్సన్‌తో సమావేశమైనారు.

విల్సన్ బ్రిటిష్ రాయబారి కార్యాలయం నుండి కారులో వైట్ హౌస్‌కు వచ్చినప్పుడు అయనకు ప్రెసిడెంటు జాన్సన్ ఆదరంతో స్వాగతం పలుకుతూ అమెరికన్ ప్రజలు బ్రిటన్‌కు అండగా ఉన్నారని హామీ ఇచ్చారు.

తన వాషింగ్టన్ సందర్శనవల్ల, అంతర్జాతీయ రంగంలో అమెరికా బ్రిటన్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం మకరం కాగలదని విల్సన్ తన దృఢ విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

సింగపూరు, తదితర దూరప్రాచ్య స్థావరాలనుండి 1971 సంవత్సరాంతంలోగా తన సేనల ఉపసంహరణకు బ్రిటన్ గైకొన్న నిర్ణయం వల్ల కలిగే పరిణామాల ఒత్తిడినితగ్గించడానికి నిర్దిష్టమైన చర్యలను గైకొనడంలో కలసి రావాలని బ్రిటిష్ ప్రధాని కోరడానికి ప్రెసిడెంట్ జాన్సన్ సంకల్పించినట్టు దెబుతున్నారు.

వర్ధమాన దేశాలకు అపార నష్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

అంతర్జాతీయ వాణిజ్యంలో అసమాన తలవల్ల వర్ధమాన దేశాలు ప్రతి సంవత్సరం ఐదున్నర బిలియన్ డాలర్ల మొత్తాన్ని కోల్పోతున్నాయని భారత మంత్రి శ్రీ బి.ఆర్. భగత్ నిన్న వాణిజ్య పథంలో ప్రసంగిస్తూ చెప్పారు.

గుంటూరు హోటల్ యజమానుల సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 9

"టౌన్ హోటల్ ప్రొప్రయిటర్సు అసోసియేషను" అను పేరుతో. కొత్తగా ఇక్కడ హోటలు యజమానుల సంఘమొకటి ఏర్పడింది.

అధ్యక్షులు: శ్రీ జి. సుబ్బారావు ఉపాధ్యక్షులు: శ్రీయుతులు యు. రామవేంద్రరావు, ఎస్. రామస్వామి గారలు. కార్యదర్శి: శ్రీ జి. సాంబయ్య సంయుక్త కార్యదర్శి: శ్రీ పి. రామవేంద్రరావు. కోశాధికారి: శ్రీ పి. శంకర్.

ఈ కిందివారు కార్యవర్గ సభ్యులు:

శ్రీయుతులు కె పెంకయ్య, విహనుమాన్. జి. వీరయ్య. ఎం. కృష్ణమూర్తి. పి. రామచంద్రరావు షేక్ జాని. వి. సీతారామయ్య యు. కేశవనాయర్, డి. తిరుపతయ్య గారలు.

బీబీనగర్ సహకార పరపతి సంఘం ఎన్నికలు

భువనగిరి, ఫిబ్రవరి 9

భువనగిరి తాలూకాలోని బీబీనగర్ నిత్యావసర సహకార పరపతి సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగినప్పుడు, ఈ కింద పేర్కొన్నవారితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ కామల గండయ్య ఉపాధ్యక్షుడు: శ్రీ ఎర్రం శంకరయ్య, కోశాధికారి: శ్రీ బెండె ఎల్లయ్య, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు ఆకుల రోశయ్య, ఆవుల కాలయ్య, తోట వీరయ్య వడ్ల జగన్నాథం, ఎక్కల దానయ్య.

పెదముద్దనూరులో ఎరువుల పంపిణీ కేంద్రం ఏర్పాటు

కాగర్ కర్నూలు, ఫిబ్రవరి 9

మహబూబునగర్ జిల్లా కాగర్ కర్నూల్ తాలూకాలోని పెద్దముద్దనూరు గ్రామంలో ఎరువుల పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు.

కాకు ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు శ్రీ వేణుగోపాల్ రావు జనవరి 26 వ తేదీ ఈ కేంద్రానికి ప్రారంభోత్సవంచేసారు

ముద్దనూరులో ఎరువుల పంపిణీ కేంద్రం స్థాపనవల్ల చుట్టుపక్కల వారికు 15 గ్రామాల రైతులకు సౌకర్యంగా ఉంటుంది.

సూడాన్‌లో జనరల్ ఎన్నికల సన్నాహాలు

కైరో, ఫిబ్రవరి 8 (ఎ.ఎప్.పి)

సూడాన్ సుప్రీమ్ కౌన్సిల్ రాజ్యాంగ సభను రద్దుచేస్తూ కొత్తగా ఎన్నికలు జరుపడానికి ఆదేశాలు జారీ చేసింది.

రాజ్యాంగ సభ రూపొందించిన కొత్త రాజ్యాంగాన్ని ఇప్పుడు ఎన్నికయ్యే పార్లమెంటుకు ఆమోదం నిమిత్తం సమర్పిస్తారు.

"బెంగాల్ గవర్నర్ తొలగింపువార్త" పై ముఖ్యమంత్రి ఖండన

కలకత్తా, ఫిబ్రవరి 9 (పిటిఐ)

బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీరను తొలగించాలని తాను కోరినట్టు కొన్ని పత్రికలలో ప్రకటితమైన వార్తలు నిరాధారమైనవని ముఖ్యమంత్రి డాక్టర్ పి.సి. ఘోష్ నిన్న స్పష్టంగా ప్రకటించారు.

డాక్టర్ ఘోష్ ఒక పత్రికా ప్రకటన చేస్తూ ప్రస్తుత గవర్నర్‌ను తొలగించాలని తాను కేంద్రాన్ని కోరినట్టు కలకత్తాలోని రెండు ప్రముఖ దినపత్రికలు ప్రకటించాయని ఇది పూర్తిగా తప్పుడు వార్త అని తప్పుడు కథలను అల్లడానికి కూడా ఒక పరిమితి అంటూ ఉన్నదని చెప్పారు.

అసెంబ్లీ సమావేశం వాయిదాకై బీహార్ మంత్రివర్గం అభ్యర్థన

పాట్నా, ఫిబ్రవరి 9 (పిటిఐ)

పూర్వపు మంత్రివర్గం పిద్దంచేసిన గవర్నర్ ప్రసంగాన్ని తాము సమర్థించజాలమనీ. మళ్ళీ కొత్తప్రసంగం పిద్ధంచేసేవరకూ ప్రస్తుత అసెంబ్లీ సమావేశాన్ని వాయిదా వేయాలని బీహార్ కోపిత్‌దల్ మంత్రివర్గం గవర్నరును కోరింది. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన సవరణను ఆమోదించేటట్లయితే గవర్నరుకు అవమాన పరచినట్టు కాగలదని కూడా మండల్ మంత్రివర్గం అభిప్రాయ పడుతున్నది.

నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు గాను ఈనెల నాలుగవతేదీన డిప్యూటిమేయర్‌కు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావు టీకాలమందు అరిద జెస్తున్నప్పటి దృశ్యం.

నగరంలోని ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలు కార్పొరేషన్‌కుబదిలీ

హైదరాబాద్ ఫిబ్రవరి 9 ఎ.ఎన్.ఎస్.

వచ్చే విద్యా సంవత్సరంలో, హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లోనూ ఉన్న ప్రాథమిక విద్యా సంస్థల నిర్వహణ బాధ్యతను నగర మున్సిపల్ కార్పొరేషన్ స్వీకరిస్తుంది. జంటనగరాల మున్సిపల్ పరిధులలో 340 ప్రాథమిక పాఠశాలలు ఉన్నవి. ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలో ఉన్న ఈ పథకం ప్రకారం ప్రాథమిక పాఠశాలల నిర్వహణను నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం అమలుపరచే బాధ్యతను వచ్చే ఏప్రిల్ నుండి నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం జరిగితే మున్సిపల్ అధికారులు సుమారు 50 ప్రాథమిక పాఠశాలలను కొత్తగా ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఈవిధంగాఏర్పాటయ్యే ప్రాథమిక పాఠశాలల సంఖ్యఐదేళ్లలో 250కి పెరుగుతుంది.

ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల నిర్వహణ బాధ్యతనుకార్పొరేషన్ స్వీకరించడానికి సిఫార్సు చేయవలసిందనీ నగర మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశాన్ని కోరుతూ కార్పొరేషన్ స్థాయీ సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లు సంఘ అధ్యక్షుడు శ్రీ యస్. యాదగిరి నేడు ఇక్కడ విలేకరులకు వెల్లడించారు.

గ్రీన్‌ల్యాండ్ విమాన ప్రమాదంవల్ల అణు ధార్మిక కిరణాలవ్యాప్తి

సోవియట్ శాస్త్రవేత్తల హెచ్చరిక

మాస్కో, ఫిబ్రవరి 9 (టాస్)

గ్రీన్‌ల్యాండ్ తీరంలో అమెరికా అణుబాంబర్ విమానం కూలిపోయిన సంఘటన గురించి వ్యాఖ్యానిస్తూ కాస్మోక్రాట్ లోని జీవరసాయన శాస్త్ర విద్యా సంస్థ డైరెక్టర్ యాల్కిన్ తరకులోవ్ అది "ప్రపంచ జాగరికతకే సవాలు" అన్నారు.

"రేడియేషన్‌ను తక్కువ మోతాదులో ప్రయోగించినా యెంతటి జాగ్రత్తతో ప్రయోగించాలో విజ్ఞానశాస్త్రవేత్తలకు తెలుసు. ఈ విమాన పతనం వల్ల రేడియో ఎక్టివిటీ యెంతగా విస్తరిస్తుందో మనం చెప్పలేము.

"అమెరికా యిదివరకే హిరోషిమా, నాగసాకీలమీద అణుబాంబులు వేసింది. స్పెయిన్ సముద్ర తీరంలో ప్రాణాంతకమైనఅణుబాంబును పోగొట్టుకొన్నది ఇప్పుడు గ్రీన్‌ల్యాండ్ సముద్రతీరంలో మళ్లీ అణుబాంబును పోగొట్టుకొన్నది.

యాల్కిన్ తురకులోవ్ టాస్ విలేఖరితో పై విషయాలు చెప్పారు.

సోవియట్ దేశ అంతర్జాతీయ న్యాయశాస్త్ర సంఘం అధ్యక్షుడు గ్రిగోరితున్కిన్. అకాడెమియా విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన డాక్టర్ గ్రాండ్ అవెర్యాన్ అమెరికా యొక్క యీ జూదాన్ని ఆధునిక అంతర్జాతీయ న్యాయ సూత్రాల ఉల్లంఘనగా భావించారు.

"ఇటువంటి గస్తీ విమానయానాలు శాంతికి ప్రత్యక్ష ప్రమాదాన్ని కలిగిస్తున్నాయి. ఎదువల్లనంటే యిటువంటి సంఘటన, ఇంతకన్నా ప్రమాదకరమైన సంఘటన జరుగబోదని గ్యారంటీ యేదీ లేదు. అటువంటి సంఘటనలు అంతర్జాతీయ ఘర్షణలకు దారితీయవచ్చు" అని డాక్టర్ తున్కిన్ అన్నారు.

కాంగ్రెస్ సభను డి.ఎమ్.కె. విద్యార్థులు భగ్నం చేసినట్టు శ్రీ సి.సుబ్రహ్మణ్యం ఆరోపణ

కోయంబత్తూరు, ఫిబ్రవరి 9 (పిటిఐ)

హిందీ వ్యతిరేక ఉద్యమం ఊరేగింపులోని విద్యార్థి సమూహం తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రసంగించిన బహిరంగ సభను భగ్నం చేసి ఇళ్ళకు తిరిగి వెళుతూ దారిలో ఉన్న పెక్కు వినిత్థియేటర్ల సైన్‌బోర్డులను క్రింద పడవేసి వాటికి నిప్పు పెట్టారు. ఇక్కడ ఒక స్థానిక తమిళ దినపత్రిక కార్యాలయంలో ప్రవేశించి అక్కడ ఉన్న పత్రికలను బయటకు తెచ్చి వాటిని దగ్ధం చేసారు. అగ్నిమాపక దళాలు అక్కడికి వచ్చి మంటలను అర్పారు.

హిందీ వ్యతిరేక ఉద్యమ ఊరేగింపులోని సమూహంనుండి వచ్చిన రాళ్ళ వల్ల గాయపడిన కేంద్ర డిప్యూటీమంత్రి శ్రీ కె. యస్. రామస్వామిని వెంటనే ఆస్పత్రికి తీసుకొనివెళ్ళి ఆయనకు ఎక్సరే ఫోటోలుతీసారు. మంత్రి శ్రీ రామస్వామికి తగిలిన గాయాలకు అవసరమైన చికిత్స చేయడం జరిగింది.

కేంద్ర డిప్యూటీ మంత్రికి చెవివెనుక భాగంలో గాయాలు తగిలాయనీ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిల్వరాజ్ పి. టి. ఐ. విలేకరికి తెలియచేస్తూ అవి అంత తీవ్రమైన వి కావన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు.

ఊరేగింపు సంఘటన అనంతరం ఏర్పాటైన బహిరంగ సభలో తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తుండగా సభలో ఉన్నవారిలో కొందరుసభ జరుగకుండా చేయడానికి వేదికపై రాళ్లు రువ్వి హిందీ వ్యతిరేకనినాదాలు చేసారు రాళ్ళలో ఒకటి వేదికపై ఉన్న తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యంమొఖం మీదపడివుంటుందని విలేకరులు అన్నారు. తర్వాత శ్రీ సి. సుబ్రహ్మణ్యం విలేకరులతో మాట్లాడుతూ తన చుట్టూ రాళ్లు పడ్డప్పటికీ తనకు దెబ్బతగుల లేదన్నారు. బహిరంగ సభ జరుగకుండా చేయడానికి. యం. కె. విద్యార్థులను సన్నద్ధం చేసినట్టు వచ్చిన పుకార్లు నిజానువినడకే జరిగిందని ఆయన చెప్పారు. సభా స్థలి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు జిల్లాఅధికారులు తనకు చెప్పారని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. సభలో తాను ప్రసంగిస్తుండగా విద్యార్థుల సమూహం కర్రలతోవహా సభాస్థలికి వచ్చి హిందీవ్యతిరేక నినాదాలుచేసిన వెంటనే వేదికమీదకు రాళ్ళు పడడం ప్రారంభమైనదన్నారు.

సభలో ఉన్నవారు విద్యార్థులతో చేతులుకలపకుండా ఉండడానికి పోలీసులు ప్రయత్నించినప్పటికి విద్యార్థులు రాళ్ళురువ్వుతూనే ఉన్నారన్నారు. ఈరాళ్ళవర్షం ఫలితంగా గాయపడిన 20మందినిశాశుచూచినట్టు తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు. తన చుట్టు రాళ్ళుపడ్డప్పటికి తనకుగాయాలు తగులలేదని ఆయన అన్నారు.

సభలోకూర్చొనిఉన్నవారినిపోలీసులు నిర్గాక్షిణ్యంగా కొట్టారనీ, విద్యార్థులను అదుపుచేయడానికి పోలీసులు చర్యలు గైకొనలేదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

కేంద్రడిప్యూటీ మంత్రి శ్రీ రామస్వామి ఇక్కడ జరిగే బహిరంగసభలో ప్రసంగించడానికి సభాస్థలికి వచ్చే సమయంలో ఆయనకు వ్యతిరేకంగా నల్లజండాల ప్రదర్శన జరపడానికి విద్యార్థులు అనుమతి పొందారు.

జెనీవా సభలో రష్యా అమెరికా దేశాల ముసాయిదా ఖండన

జెనీవా ఫిబ్రవరి 9 (ఎ.ఎఫ్.పి)

రష్యా అమెరికాలుకలిసి రూపొందించిన అణ్వాయుధ వ్యాప్తి నిరోధక సంధి ముసాయిదాను తటస్థ రాజ్యాలైన స్వీడెన్, బ్రెజిల్ నిన్న జెనీవా నిరాయుధీకరణ సభలో తోసిపుచ్చినవి.

సంపూర్ణ నిరాయుధీకరణకు సంబంధించి గా కొనవలసిన ఇతర చర్యలలో అణ్వాయుధ వ్యాప్తి నిరోధక సంధి తొలిచర్య మాత్రమే కావాలని ఈ ఉభయ రాజ్యాల ప్రతినిధులు వాదించారు.

రష్యా - అమెరికా ఉమ్మడి సంధి ముసాయిదాను ఇప్పటికే సమర్థించిన దేశాలు బ్రిటన్, కెనడా, చెకోస్లవేకియా బల్గేరియా, పోలండ్.

ఇండియాకూడా సంధి ముసాయిదాను సమర్థించడం తథ్యం.

మహేష్ యోగి జర్మనీ పర్యటన

బ్రెమెన్ డాడ్, ఫిబ్రవరి 9 (యు.పి.యస్)

పది సంవత్సరాల క్రితం అంతర్జాతీయ ధ్యాన సమాజాన్ని స్థాపించిన 35 దేశాలలో అపరిమితమైన శిష్యకోటిని పొందగలిగిన హిందూమహర్షి మహేష్ యోగి ఇటీవల పశ్చిమ జర్మనీలోని హెల్గెన్, బ్రెమెన్, మ్యూనిచ్ నగరాలోనే తన శిష్యకోటికి ప్రత్యేక దర్శన భాగ్యాన్ని కల్గించాడు.

పశ్చిమ జర్మనీలోని మహర్షి మహేష్ యోగికి పది వేలకు పైగా శిష్యులున్నారు. దాన్యతో మనోనిశాంతిని వృద్ధిచేసుకోవచ్చునని, తద్వారా వ్యక్తిత్వాన్ని- ఆత్మబలాన్ని పెంపొందించుకోవచ్చనే మహర్షుల ఉపదేశాన్నుగురించి వీరు నిత్యం ఉభయ సంధ్యలందూ అయిదు నిముషాలపాటు ధ్యానముదలోగడుపుతారు. ఇందునిమిత్తం యోగాభ్యాసనలో శిక్షణ గరపటానికి పశ్చిమ జర్మనీలో 80 పైగా కేంద్రాలు వెలసిల్లాయి.

మహర్షి మహేష్ యోగికి మ్యూనిచ్‌లోని శిష్యకోటి ఘనమైన స్వాగతాన్నిచ్చింది. మహేష్ యోగుల శిష్యుడైన జర్మన్ మహర్షి ఒకరు బ్రెమెన్‌లో ఓ పవిత్రస్థలం కితం అకాడమీ పరసవాలిటీ డెవలప్‌మెంట్ అనే పేరుతో యోగ శిక్షణాకేంద్రాన్ని వెలసిల్లాయి. మహేష్ యోగి ఆగమనాన్ని పురస్కరించుకొని జర్మన్ టెలివిజన్ వారు ఆయనతో జరిపిన ప్రత్యేకమైన గోష్ఠి కార్యక్రమాన్ని ప్రసారం చేశారు. మహర్షుల జీవితాన్ని గూర్చి యోగ విద్యను వ్యాప్తి చేయటానికి ఆయన తలపెట్టిన ఉద్యమాన్ని గూర్చి జర్మన్ దినపత్రికలు ప్రముఖమైన వ్యాసాల్ని ప్రచురించాయి.

మంచిర్యాలసిమెంటు ఫ్యాక్టరీ వర్క్సు కమిటీ ఎన్నికలు

మంచిర్యాల, ఫిబ్రవరి 9

ఏసిసి. సిమెంటుకంపెనీలో వర్క్సు కమిటీ ఎన్నికలు ఇటీవల జరిగినవి, ఫ్యాక్టరీ ఆవరణలో కాలుగు నియోజకవర్గాలు యేర్పాటు చేసివారు.

రహస్య బ్యాలెట్ ద్వారా జరిగిన ఈ ఎన్నికలలో యం. మోహన్ రావు దొరన్, రాజారెడ్డి, పి.కన్నన్, కె.కె జి వర్గీస్. యీ నలుగురు అధిక మెజారిటీతో ఎన్నికైనట్టుగా ప్రకటించారు.

తుపాకీకాల్పుల అభ్యాసం

హైదరాబాద్, ఫిబ్రవరి 9

పశ్చిమ హైదరాబాదు తాలూకాలోని గగన్‌పహాడు రేంజిలో ఫిబ్రవరి 14 నుంచి 17వరకు ఉదయం 7-30 సాయంత్రం 4-30 గంటలమధ్య తుపాకీ కాల్పుల అభ్యాసం జరుగుతుంది పరిహద్దురేఖ పైన దిగువ పేర్కొన్న గ్రామాలు: టాయి:-సూపూరాదు. బుద్వేల్. కొత్వాలుగూడ. గగన్‌పహాడు.

గాంధీ శతాబ్ద్యుత్సవాల కమిటీ సమావేశం

గాంధీ శతాబ్ద్యుత్సవాల రాష్ట్ర కార్యనిర్వాహకవర్గం సమావేశం హైదరాబాదులో ముఖ్యమంత్రి నివాసంలో ఫిబ్రవరి 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది.

ఇంజనీరింగ్ డిప్లొమా పరీక్షా ఫలితాలు

HYDERABAD, Feb. 9

The following are the Roll Nos. of the candidates who are provisionally declared successful at the First-Year Government Examination for 4-Year Part-time Diploma courses in Engineering conducted by the State Board of Technical Education & Training, Andhra Pradesh, Hyderabad in November, 1967.

FIRST CLASS

The first three names are in order of merit. The rest of the Roll Nos. are in their serial order.

K. Satyanarayana, Roll No. 157; P. Yasu Babu, Roll No. 165; Veerabhadra Rao, G Roll No. 174, and 4 83 85 126 151 and 152.

SECOND CLASS

1 2 3 5 7 8 9 10 12 13 14 15 17
18 22 23 24 26 29 30 31 32 33 34
36 37 38 40 41 42 44 45 49 50 51
54 58 60 61 62 63 65 66 68 70 71
72 74 76 79 81 84 86 87 88 89 90
91 93 94 95 96 97 98 99.

100 03 04 05 09 10 11 12 13 14
15 16 17 18 20 21 22 24 25 27 29
30 33 34 39 40 41 42 43 44 45 46
49 51 54 56 58 59 60 61 62 65 66
66 67 68 69 70 71 72 73 75 77 79
80 81 84 85 and 86.

The following candidates have failed in One or Two subjects only and they are allowed to re-appear at the next Examination (s) in the subject (s) in which they have failed.

a) FAILED IN ONE SUBJECT ONLY:

MATHEMATICS

46 48 56 57 75 107 108 119 and 183.

ENGLISH: 52 59 and 106.

GENERAL SCIENCE: 123 Only.

APPLIED MECHANICS: 80 82 92 102 and 178.

DRAWING: 6 11 27 28 47 73 137 148 150 and 153.

WORKSHOP PRACTICE: 39, 55 and 136.

b) FAILED IN TWO SUBJECTS ONLY:

1. Drawing and Workshop Practice. 20 Only.
2. Applied Mechanics & Drawing. 37 Only.
3. Mathematics & Drawing. 64 Only.
4. English & General Science. 155 Only.

L.M.E., L.E.E.

HYDERABAD, Feb. 9.

The following are the Roll Numbers of the candidates who are provisionally declared successful in the final year Diploma Examination for part-time Diploma courses in Mechanical (L.M.E.) and Electrical (L.E.E.) Engineering, conducted by the State Board of Technical Education and Training, Andhra Pradesh, Hyderabad in November, 1967.

Mechanical Engg.

First Class: The first three names are in order of merit. The rest of the Roll Nos. are in their serial

పారిశ్రామిక ప్రగతికి ఇతోధికంగా సూనె ఉత్పత్తి

సూనె పరిశ్రమ సాంకేతిక నిపుణుల సదస్సును ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 9

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి వేకిక్కడ సూనె పరిశ్రమ సాంకేతిక నిపుణుల 3వ వార్షిక సదస్సు చర్చా గోష్ఠిలో మాట్లాడుతూ అహోరాత్రానికి కార్యాలాలకు ఇతోధికంగా సూనె ఉత్పత్తి అన్న నినాదాన్ని ఇచ్చారు.

సూనెగింజలు, వంటసూనెల ధరలు పాయిదా వ్యాపారం పరిమితం గా చుక్కలనంటడం ఇకముందు జరుగకుండా ఉండాలని ఆయన అన్నారు

ఈ సదస్సులో 250 మంది శాస్త్రజ్ఞులు సాంకేతిక నిపుణులు పాల్గొంటున్నారు.

ఉన్న డబ్బుతో కుమ్మరించి విదేశాల నుండి యంత్రాలు దిగుమతిచేసుకోవడం ద్వారా కాకుండా వ్యవసాయోత్పత్తి ద్వారా మాతమే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని రష్యా ఇజ్రాయెల్, జపాన్ దేశాల అనుభవాలు రుజువు చేశాయని ఆయన అన్నారు.

ప్రతిటక్కరికి తినడానికి సమృద్ధిగా ఉంటే ఆత్మవిశ్వాసం కుదిరి ఉత్సాహం పెరుగుతుందని, వ్యవసాయంలో మిగిలిన డబ్బు పరిశ్రమలలో పెట్టుబడి పెడతారని కూడా ఆయన అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి మోజులోపడి వ్యవసాయానికి గల ప్రాధాన్యతను విస్మరించరాదని ఆయన హెచ్చరించారు.

వంటనూనెలు కేవలం వంటకాల కోసం మాత్రమే గాక పరిశ్రమలకోసం కూడా ఉపయోగిస్తారు కాబట్టి అని పరిశ్రమోపయోగమైనవని కూడా అని ఆయన అన్నారు. ఉదాహరణకు ఆముదం ఉపయోగం అందరికీ తెలిసిన చికిత్సా ప్రక్రియ మాత్రమే కాదు ప్లాస్టిక్, సైలాన్ తయారీకి, రాకెట్ రుచ్రదమ డలానికి పంపడానికి ఉపయోగించే లూబ్రికెంట్ తయారికి కూడా దీనిని ఉపయోగిస్తారని ఆయన తెలిపారు.

కానపూర్ ఇంజినీరింగ్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ శ్రీ కేవీ నారాయణ్ అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ ప్రాంతీయ పరిశోధనా కేంద్రం డైరెక్టరు డాక్టర్ జి ఎస్. సిద్ధు మొదట అతిథులకు స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా దక్షిణ ప్రాంతీయ విభాగ అధ్యక్షుడు డాక్టర్ కె ఎస్. మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో వేరుశనగ ఉత్పత్తి 110కి చేరుకున్నదన్నారు. ఈ విభాగం కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. కృష్ణరామ వందన సమర్పణ చేశారు.

జర్మనీలో గాంధీ శత జయంత్యుత్సవాలకు సన్నాహాలు

స్టట్ గర్ట్, ఫిబ్రవరి 9 (యు ఏ యస్)

పశ్చిమ జర్మనీలోని అంతర్జాతీయ సమాజాల్లో ప్రముఖమైన రెండవ జర్మన్ ఇండియన్ సమాజం ఇటీవలజరుపుకున్న వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, సమాజ అధ్యక్షుడు జర్మన్ మంత్రి శ్రీ ఎ. నెఫిక్ ప్రసంగిస్తూ, 1969 స్థాపించబడిన ఆ సమాజం చేపట్టవలసిన సాంస్కృతిక, ఆర్థిక సహకార, తదితర ప్రముఖ రంగాల్లో నిర్వహించిన కార్యక్రమాన్ని, వహించిన ప్రముఖపాత్రను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక సమావేశంలో పశ్చిమ జర్మనీలో గాంధీ జయంత్యుత్సవాల్ని జరపటానికిగాను రూపొందించవలసిన కార్యక్రమాన్ని గూర్చి చేయవలసిన సన్నాహాల్ని గూర్చి చర్చించటం జరిగింది ఈ సమావేశానికి చెందిన వాణిజ్య సంఘంవారు భారతదేశానికి అందుతున్న జర్మన్ అభివృద్ధి సహాయాన్ని గూర్చి చర్చించటమేగాక, ప్రత్యేకంగా ఓ పదమ్ము నిర్వహించి భారతదేశంతో వాణిజ్య బాంధవ్యాన్ని కోరే జర్మన్ వాణిజ్య సంస్థలను ఆహ్వానించారు.

ఈ వార్షిక సమావేశాన్ని పురస్కరించుకొని, స్టట్ గర్ట్ వాణిజ్య, పరిశ్రమల మండలి కియయిక్యదారుగా భారతదేశం అనే శీర్షికతో ఓ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో పాల్గొన్న అసంఖ్యాకమైన వాణిజ్య సంస్థల ప్రతినిధుల్ని, ఆర్థిక సాంకేతిక సహకార నిపుణుల్ని ఉద్దేశించి రిటైర్ ప్లానింగ్ గ్రూప్‌కు చెందిన శ్రీ వెల్మెట్ వోల్ రాత్ ప్రసంగిస్తూ, జర్మన్ సాంకేతిక సహకార విధానానికి సంబంధించిన ఎగుమతుల సహాయ పథకాన్ని వివరించారు. ఈ పథకాన్ననుసరించి పశ్చిమ జర్మన్ ప్రభుత్వం తరపున ప్రాజెక్ట్ ఫర్ ప్రణాళికా వర్గానికి చెందిన సాంకేతిక, వాణిజ్య నిపుణుల బృందం ఒకటి భారతదేశాన్ని సందర్శిస్తుంది. వీరు సమ్మతుల కార్యరీతి క్రింద జర్మనీలో వాణిజ్యాన్ని అభిలషించే భారతీయ సంస్థలకు తగు సలహాలివ్వటమేగాక, జర్మన్ వాణిజ్య వర్గాలతో వారికి బాంధవ్యాన్ని నెరపుతుంది.

అయితే ఈ విషయంలో భారతదేశం తనకు అవసరమైన ఇతర యంత్రవస్తు సముదాయాన్ని కొనుగోలు చేసేటప్పుడు, జర్మన్ ఉత్పత్తులకు ప్రాముఖ్యమిస్తుందని జర్మన్ వాణిజ్య సంస్థలకు హామీలు ఇవ్వటం అవసరమైనదిగా జర్మన్ ఎగుమతుల సహాయ పథకం తదితర సమస్యలు న్యూఢిల్లీలో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరుగనున్న ద్వితీయ ప్రపంచవాణిజ్య సమావేశంలో చర్చించబడుతాయి. ఈ సమావేశ లో పశ్చిమ జర్మనీకి చెందిన 45 మంది ప్రతినిధులు పాల్గొంటారు.

విద్యుచ్ఛక్తి రంగంలో క్యూబాకు రష్యా సహకారం

మాస్కో ఫిబ్రవరి 9 (టాస్)

సోవియట్ దేశం క్యూబాకు 220 కిలోవాట్లుల టెస్ట్ వగలవిద్యుత్ ప్రవాహ లైన్లను నిర్మించి పెట్టడంలో సహాయపడుతుంది ఈ లైను బాబాపు 240 కిలో మీటర్ల పొడవుంటుంది విద్యుత్తరంగంలో సోవియట్-క్యూబా సహకారం విషయంలో ప్రత్యేక పులు జరిగిన ఫలితంగా యీ లైను నిర్మించడానికి ఒక ఒడంబడిక కుదుర్చుకొన్నారు.

నౌకాశ్రయాలు పనిచేస్తున్న తీరుపై నిపుణుల పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

భారతదేశంలో ఓడరేవులూ, నౌకాశ్రయాలు ఎలా పనిచేస్తున్నది మొత్తంమీద పరిశీలించడానికై, న్యూయార్క్‌లోని రేవుల నౌకాశ్రయాల అంతర్జాతీయ సంఘం తరపున నలుగురు నిపుణులు నేడు ఢిల్లీ వచ్చారు.

ఓడరేవులకు అభివృద్ధి పరచడానికి అడ్డువస్తున్న వివిధ సమస్యలను వీరు పరిశీలించి వీలైనంతవరకు సమర్థవంతంగా రేవుల్లో పని జరిగేట్టుచూడడానికి తగు సిఫార్సులు చేస్తారు. ఈ నిపుణుల బృందానికి శ్రీ స్టీగ్ ఆల్సెన్ నేతృత్వం వహిస్తాడు.

వీరు రవాణా, నౌకాయాన వ్యవహారాల మంత్రిని, ఆ శాఖ అధికారులనూ కలుసుకుని చర్చలు జరిపారు. ఢిల్లీనుంచి బయలుదేరి కొలంబాయి, కలకత్తా, పరదీప్, విశాఖపట్టణం, ముంబాయి, కొచ్చిన్ మార్మగోవా, కాండ్లా రేవులను సందర్శిస్తారు. మన దేశంలో మొత్తం నాలుగు వారాల పాటు గడుపుతారు.

ఐక్యరాజ్యసమితిలో సోవియట్ ప్రతినిధిగా యాకోవ్ మాలిక్

మాస్కో, ఫిబ్రవరి 9 (టాస్)

ఐక్యరాజ్యసమితిలో సోవియట్ దేశ శాశ్వత ప్రతినిధిగా, భద్రతా సమితిలో సోవియట్ ప్రతినిధిగా సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి యాకోవ్ మాలిక్‌ను నియమించారు నికోలాయ్ ఫెడొరెంకో స్థానంలో ఈ యనను నియమించారు. 62 సంవత్సరాల యాకోవ్ మాలిక్ 1937 లో దౌత్యశాఖలో చేరారు. ఆయన జపాన్‌లో కాన్సులర్ గానూ, రాయబారి గానూ పనిచేశారు. 1948 నుండి 1952 వరకు ఐక్యరాజ్యసమితి భద్రతా సమితిలో సోవియట్ ప్రతినిధిగా ఉన్నారు. 1958 నుండి 1960 వరకు జెనీవాలో సోవియట్ రాయబారిగా ఉన్నారు. 1960 నుండి సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రిగా పనిచేస్తూ వచ్చారు.

అన్నివేళలా ధరించడానికి అనువైన కళ్ళద్దాలు

మెయిన్జ్, ఫిబ్రవరి 9

అల్ట్రా వైలట్ కిరణాలు పోకనివ్వని చలువ అద్దాలు కళ్ళకు పెట్టుకుంటే పోయే కొత్తరకం కళ్ళద్దాల్ని పశ్చిమ జర్మనీకి చెందిన ఓ సంస్థ తయారు చేసింది కిరణ ప్రసారం అరిపోగానే ఆ అద్దాలు పారదర్శకాలుగా మారిపోతాయి

దృష్టి మాంద్యంగల వారికి గాను కళ్ళజోడు ధరించే వారు ఇకముందు ఎండలో పోయేటప్పుడు ప్రత్యేకంగా చలువ కళ్ళజోడు ధరించాల్సిన అవసరం లేదు. పర్వతాల సన్నివేశస్థలాలూ ఇటు దృష్టి మాంద్యానికి ఆటు చలవకు ఈ కొత్త అద్దాల్ని ఉపయోగించవచ్చు.

పశుపోషణ కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమంగా పనిచేసిన కాకలూరు సర్పంచ్ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ వెండి 'ట్రోఫీ' బహూకరించినప్పటి దృశ్యం

అరెస్టయిన బెంగాల్ అసెంబ్లీ సభ్యుల విడుదలకు విజ్ఞప్తి

కలకత్తా ఫిబ్రవరి 9 (యు ఎన్ ఐ)

ఇటీవల అరెస్టయిన పశ్చిమబెంగాల్ శాసన సభ్యులను వెంటనే విడుదల చేయించాలని కోరుతూ ప్రధానికీ హోమ్ మంత్రికీ పార్టీ మెమొరాండాలు శ్రీయుతులు కిరీటీ చౌదరి, డి. ఎల్. సేన్ గుప్తా నేడు తంతి పంపారు.

ఐక్యసంఘటనకు చెందిన ఆరు బీ సభ్యులను ఒకరి తరువాత మరొకరని ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టుచేయడం ద్వారా హోమ్ మంత్రి వర్గానికి అసెంబ్లీలో మెజారిటీ ఉండేటట్టు కూడాలనే యత్నం సాగుతున్నదనీ దానిని సాగనివ్వరాదనీ వారు ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు. ఆ విధంగా చేయడంవల్ల పశ్చిమ బెంగాల్‌లో ప్రజాస్వామ్యమనేది ఇట్టి బూటకంగా తయారవుతున్నదని వారు విమర్శించారు.

అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పుడు సమయంలో ఆరుగురు ఐక్య సంఘటన సభ్యులను అరెస్టు చేసారు. మరి పలువురిపై వారంటు జారీ అయినట్టు ఇంకా చాలా మందిపై జారీ అయినట్టు తెలుస్తున్నదని వారు పేర్కొన్నారు.

"రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్యాన్ని ఈ విధమైన రీతిలో పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర ప్రభుత్వం అణచివేయరాదు" అని వారు పేర్కొంటారు

సీగ్రో విద్యార్థులపై కాల్పులలో ఇద్దరి మృతి

అలెగ్జాండ్రియా (దక్షిణ కాయాలిబా) ఫిబ్రవరి 9 (ఎ. ఎఫ్. పి)

శ్వేతజాతీయులకూ, నీగ్రో విద్యార్థులకూ మధ్య జరిగిన సంఘర్షణను పురస్కరించుకుని ఇక్కడి యూనివర్శిటీ ఆవరణలో పోలీసులు కాల్పులు జరిపారు. ఆ కాల్పులలో ఇద్దరు నీగ్రో విద్యార్థులు మరణించారు.

కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాల రిజర్వేషన్‌కై ఇంజనీరింగ్ విద్యార్థుల విజ్ఞప్తి

ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పణ

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

కేంద్ర ప్రభుత్వ సంస్థల ఉద్యోగాలలో రాష్ట్రాలవారీ కోటాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ విద్యార్థులు నేడు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన ఒక విజ్ఞాపన పత్రంలో కోరారు.

రాష్ట్రంలో విఉద్యోగాలలో స్థానిక రాష్ట్రానికి చెందిన గ్రాడ్యుయేట్లకు ప్రత్యేకించాలని కూడా వారు కోరారు నిరుద్యోగులైన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అందరికీ ఉపకార భరణం చెల్లించాలని కూడా విద్యార్థులు కోరారు

ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్. వంటి అఖిల భారత స్థాయి పోటీ పరీక్షలకు కూర్చునే ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ వయోపరిమితిని 28 సంవత్సరాలకు పొడిగించాలని కూడా కోరారు.

విద్యార్థుల కోర్కెలను ఉదారంగా పరిశీలించగలమని ముఖ్యమంత్రి వారికి ఇచ్చినట్టు విద్యార్థుల ప్రతినిధి తెప్పారు.

ఇంగ్లీషు వ్యతిరేకిని కానని సేఠ్ గోవిందదాస్ స్పష్టీకరణ

హజారీబాగ్, ఫిబ్రవరి 9 (పి టి ఐ)

అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళన అధ్యక్షుడు శ్రీ సేఠ్ గోవిందదాస్ నిన్న ఒక బహిరంగసభలో మాట్లాడుతూ తాను ఇంగ్లీషు భాషకు వ్యతిరేకిని కానని తాను కోరుతున్నదల్లా దేశంలో పరిపాలన హిందీలో సాగాలన్న దేనని అన్నారు భారతీయ భాషలలో కోర్టులు ప్రవర్తనాలని కూడా తాను కోరుతున్నానని దేశ పరిపాలన ఇకా ఇంగ్లీషులోనే సాగడ వలసి వస్తోంది. నిరర్థకమైపోయిందని జాతీయభాషలైన హిందీలో పరిపాలన సాగినప్పుడు అది పార్థకం కాగలదని ఆయన అన్నారు.

రాజ్యాంగసభలో హిందీ హిందూస్థానీమధ్య పోటీజరిగినప్పుడు వోటీలలో హిందీయే నెగ్గిందని ఆయన గుర్తు చేశారు.

అదే కాకుండా విస్మరించి ఇంగ్లీషు పతాకంలో హిందీకి వ్యతిరేకంగా విషప్రచారం సాగిస్తున్నారని ఆయన అన్నారు.

సూట్ కేసు సైజు కంప్యూటర్ నిర్మాణం

లండన్, ఫిబ్రవరి 9

సూట్ కేసంతటి చిన్నకంప్యూటరును బ్రిటన్‌లో ఒక సంస్థ తయారుచేసింది. పరిశ్రమలకూ, శాస్త్ర వైజ్ఞానికావసరాలకూ, విద్యా కార్యక్రమాలకూ ఈ కంప్యూటర్ ఉపయోగపడుతుంది.

ఈ కంప్యూటర్ పనిచేయడానికి సమతిశీల పౌనఃపున్యాలవంటి ప్రత్యేక పద్ధతేమీ అవసరంలేదు. మెయిన్లతో కలిపితే పని ప్రారంభించుతుంది. దీని పేరు "మైక్రో-16" లండన్ చేరువలోని వెల్విన్ గార్డెన్ సిటీలోని డిజిటల్ సంస్థ నిర్మించింది ఈ కంప్యూటరు దీని ఖరీదు పౌ॥ 4,000లు

ఒకరకం "టెలిమెటిక్" పలె ఈ కంప్యూటర్ పనిచేస్తుంది. వీటి ఖరీదు వీటిని భారీయెత్తున తయారుచేస్తారు.

అస్సామ్ అల్లర్లలో నష్టపోయినది రాజస్థానీలే

ముఖ్యమంత్రి సుఖాడియా ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

అస్సామ్ అల్లర్లలో ఎక్కువ నష్టపోయినది రాజస్థానీకు చెందిన వారేనని తనకు అందిన సమాచారం ప్రకారం కనీసం 10 కోట్ల రూపాయల ఆస్తినష్టపోయారని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా వేకిక్కడ అన్నారు.

గౌహతి వెడుతూ కలకత్తా విమానాశ్రయంలో విలేకరులు ప్రశ్నకు సమాధానంగా శ్రీ సుఖాడియా యీ విధంగా అన్నారు. అల్లర్లలో నష్టపోయిన వారికి పునరావాసం సౌకర్యాలను గూర్చి అస్సామ్ ముఖ్యమంత్రి బాలిహీతో చర్చలు జరిపడానికి వాస్తవ పరిస్థితులను స్వయంగా చూడటానికి గౌహతి వెడుతున్నానని ఆయన అన్నారు

చైనా దేశపు పౌరాణిక సాహిత్యం రష్యాలో ప్రచురణ

మాస్కో ఫిబ్రవరి 9 టాస్

సోవియట్ ప్రచురణ సంస్థలు చైనా దేశపు పౌరాణిక గ్రంథాల కొత్త ప్రచురణకు పూనుకొన్నాయి.

"పాచ్య పౌరాణిక సాహిత్యం" అన్న పాలకు సంపుటాల ప్రచురణలోని మొదటి సంపుటాన్ని మాస్కో కలువా సాహిత్య కవిత్వ ప్రచురణాలయం యీ సంవత్సరం ప్రచురించబోతున్నది.

"సమానత్వం, న్యాయం, మంచి జీవితం కొరకు పోరాటం చైనా పౌరాణిక సాహిత్యంలో కనబడుతుంది" అని సోవియట్ దేశ చైనా విద్యార్థియైన వేత లెవ్ బ్రిడ్ టాప్ విలేఖరితో ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

బ్రిడ్ చైనా సాహిత్యం గురించి అనేక గ్రంథాలు వ్రాశారు. "టాప్ యువానామింగ్, అతని కవిత్వం" అన్నది వాటిలో ఒక గ్రంథం సోవియట్ విజ్ఞానశాస్త్రపరుడు చెందిన ఆసియా ప్రజా విద్యార్థియైన సంస్థ మన్యా పాచ్య సాహిత్యాల విభాగానికి బ్రిడ్ లు అధిపతిగా ఉంటున్నారు.

లోకువాగ్-చుగ్ పి సెం-అన్, ఉ చెన్-ఎన్, ఉ చింగ్-చింగ్ పౌరాణిక నవలలూ టాగ్ సుంగ్ జానపద కథలు సోవియట్ ప్రజల భాషల్లోకి అనువదించబడ్డాయి

"సోవియట్ ప్రజల్లో ఈ గ్రంథాలు ప్రజాదరణను పొందుతున్నాయి" అన్నారు బ్రిడ్. లు హాన్ గ్రంథాలు అనేక సార్లు ప్రచురింపబడ్డాయి.

టిక్కెట్టులేని ప్రయాణాలపై పటిష్ఠతరం పథకం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9

దేశంలో ముఖ్యమైన ప్రధాన లైన్లలో రైళ్లలో టిక్కెట్టు లేకుండా ప్రయాణాలు చేసేవారిని పట్టుకునేందుకు ముమ్మరంగా తనిఖీలు సాగించడానికి చేపట్టిన ప్రత్యేక పథకం మూలగా, సత్ఫలితాలు గానూ ఉండగానూ కూడా గణనీయమైన ఫలితాలు లభించాయి.

టిక్కెట్టు కొనకుండా సాగించే ప్రయాణాలూ, రకరకాల దరాగ్రాలూ హెచ్చుగా ఉన్నాయని దాబాపూర్ డివిజన్‌లో ఈ పథకాన్ని పరీక్షించి చూడగా తేలింది. అక్కడ ఈ పథకం ఫలితంగా 1967 ఆగస్టు 25న ఈ పథకాన్ని అమలు జరపడం ప్రారంభమయినది లగాయతు 1967 నవంబర్ వెళ్లారు వరకూ టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసినవారు 25 822 గురిని పట్టుకున్నారు. వారివద్దనుండి రైలు ఛార్జీలు గానూ, జరిమానాల రూపేణానూ 81,660 రూపాయలను వసూలుచేశారు

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసే వారిని పట్టుకునే దకు ప్రారంభించిన ఈ కృషి ఫలితంగా 1966లో ఇదే కాలంలో కంటె 1967లో తనిఖీలు జరిగిన సేక్షన్లన్నిటలోనూ 4 40 000 టిక్కెట్టు ఎక్కువగా అమ్ముడు పోయినై. అదువల్ల నాలుగున్నర లక్షల రూపాయలకుపైగా ఆదాయం వచ్చింది.

ప్రస్తుతం ఈ పథకం, పట్నా-గయ నయూర్-గయ, బక్సార్-మొఘల్ సరాయి విభాగాలలో అమలు జరుగుతున్నది మిగతా విభాగాలకు కూడా దానిని విస్తృత పరుస్తున్నారు.

కృత్రిమ అవయవాలకు కొత్తరకం కోటింగు

వాషింగ్టన్ ఫిబ్రవరి 9

పాలిక్ హృదయ కవాటాలలోనూ లైనింగుకి, రక్తప్రసారం విధానంలో ఉపయోగించే ఇతర కృత్రిమ అవయవాలకుగాను మెరుగైన కోటింగు పదార్థాలు రూపొందించారు.

"ఇవి ప్రస్తుతం ఇందుకు ఉపయోగిస్తున్న పదార్థాలు పొలిస్తే దుష్ఫలితాలు వాటి మైనవి రక్తంగడ్డ కట్టటంవల్ల వీటికి ఎలాంటి చెరుపు జరుగదు" అని నాడి వన్‌లోని విస్కాన్సిన్ యూనివర్శిటీ వైద్య కేంద్రానికి చెందిన డాక్టర్ జేమ్స్ డి. వెహ్రన్ చెప్పారు.

ఈ కొత్త లైనింగు గ్రాఫైట్-బెంజల్కోనియన్-విస్కాన్‌తో తయారు చేస్తారు. దీన్నే జి.బి. హెచ్ అంటారు ప్లాస్టిక్ హృదయ కవాటాలకూ రక్త నాళాలను పోలిన ప్లాస్టిక్ ట్యూబులకు కూడా దీనిని పూస్తారు.

హెపరిన్ రక్తం గడకట్టకుండా చేయటానికి డాక్టర్లు సాధారణంగా ఉపయోగించే పదార్థం. బెంజాల్ కోనియమ్ మరియు ఇళ్ళలో బట్టలు ఉతకటానికి వినియోగించే పదార్థం.

హెపరిన్‌ని బెంజల్ కోనియాన్‌తో కలిపి ప్లాస్టిక్ ఉపరితలంపై ఉంచి గ్రాఫైట్‌తో అతుకుకూరని డాక్టర్ వైహెన్ చెప్పారు.

జి.బి.హెచ్ లైనింగు రక్తం గడ్డ కట్టటాన్ని నివారిస్తుంది. ఇంకారక్తాన్ని లైనింగు లేనిచోట ఉంచినప్పుడు. కల్లె విషఫలితాలను కూడా ఇదినివారిస్తుంది

రైల్వేల నిర్వహణ విధానానికి మంత్రి తిమ్మారెడ్డి ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాద్, ఫిబ్రవరి 9

మన రైల్వేలు ప్రశంసనీయంగా పని చేస్తున్నాయని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి వేకిక్కడ చెప్పారు.

రైల్వేల సిగ్నల్ ఇంజనీరింగ్ శిక్షణ మూర్తి కేవలం సూర్యుళ్ళ పొత్తకొత్తవానికి అధ్యక్షత వహించారు. గత 20 సంవత్సరాలలో మన రైల్వేలు సాధించిన అభివృద్ధి గర్వకారణం అని ఆయన అన్నారు.

కొన్ని రాజకీయ శక్తుల కుత్సిత చర్యలకు మోసపోరాదని ఆయన రైల్వే సిబ్బందిని హెచ్చరించారు.

ప్రభుత్వ రంగంలోని వాణిజ్య సంస్థలను మరింత వ్యాపార పద్ధతిలో నిర్వహించాలని, వివిధ రకాల వినియోగదారుల అవసరాలు తీరేవిధంగా పని చేయాలని ఆయన అన్నారు. వాటి అదాయాన్ని పెంచుకోవడంలో పాటు జాతీయ ఆర్థిక వ్యవస్థలోని వివిధ విభాగాలకు సహాయం చేయడానికి కూడా ఇదొక మార్గమని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

వివిధ ఉత్పాదక రంగాలు వినియోగ రైలు రవాణా అవసరాలు తీర్చడంలో రైల్వేలు ప్రత్యేక పాత్ర నిర్వహించాలనికూడా మంత్రి కోరారు. ఉదాహరణకు కోస్తా ప్రాంతాలనుండి చేపలను నగరానికి రవాణా చేయడానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం అవసరమని ఆయన చెప్పారు. బీమారుజిలాను డి వ మిడిసద రవాణాకు తగినన్ని వాగాను సరాలలో లభ్యమయ్యేటట్టు చేయడంకూడా అవసరమనిఆయన అన్నారు.

రైల్వేలు నిర్మించుకోవడానికి పెద్ద పెద్ద భవనాలకోసం స్థానికంగా లభించే వస్తువులను వాడుకోవడం ద్వారా కూడా ఆదా స్థానిక ఆర్థిక వ్యవస్థ బాగుపడడంలో తోడ్పడవచ్చునని ఆయన అన్నారు.

ఆంధ్రలో పాలులలించే ప్రాంతాలనుండి పాలకరవుఉన్న మనప్రాంతానికి రవాణా చేయడానికిగల అవకాశాలను రైల్వేల నిర్వాహకులు పరిశీలించాలని కూడా ఆయనకోరారు.

రైల్వే లోకో సభ్యుడు శ్రీ కె. వి. సూరి స్నాతకోపన్యాసం చేశారు.

టెలిఫోన్ ద్వారా రక్తపీడన శక్తి తెలిపే పరికరం

న్యూయార్క్ ఫిబ్రవరి 9

రోగుల రక్తపీడన శక్తిని హృదయ స్పందనను దూరంగా వున్న డాక్టరుకు టెలిఫోన్ ద్వారా ఆటోమాటిక్‌గా తెలిపే పరికరాన్ని ఎర్లాంగెన్ (పశ్చిమ జర్మనీ) విశ్వవిద్యాలయ వైద్య విభాగానికి చెందిన హృదయ రక్త సంచార నిపుణుడు డాక్టర్ అర్నో బామన్ కనుగొన్నాడు రక్తపీడన శక్తిని శబ్దరూపకాలుగా మార్చే పరికరానికి అమర్చబడివున్న కెదడర్ తాలూకు సూదిరోగులలోని రక్త నాళాలలోకి జొప్పించబడుతుంది. ఈ పరికరానికి రోగి విధుకు అనుసంధానం చేయబడివున్న చిన్నరిసీవర్ పగ్ చేయబడుతుంది.

రోగిరక్తపీడనశక్తి, హృదయస్పందనలు ఈ పరికరం ద్వారా టెలిఫోన్ ఆపరేషన్ డాక్టరుకు" గ్రహించడంలో చిత్రపటాన్ని అందజేస్తుంది

జాడ తెలియని సైనిక విమాన ప్రయాణీకులు సజీవంగా లేనట్లే

68 మంది పేరు వెల్లడిచేస్తూ దక్షిణకొరియా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (పిటిఐ)

జాడ తెలియకుండా పోయిన వైమానిక దళ విమానంలో ఉన్న 98 మందికి రక్షణకొరియా సిబ్బంది సజీవంగా ఉన్న మూడవ లేదు.

చండీగఢ్-లేమధ్య నైనిరవాణా పాలిస్తున్న ఈ ఐ.ఏ.ఎఫ్-12 విమానం ఫిబ్రవరి 7 బుధవారంనాడు లేహ్ నుండి తిరిగి వస్తుండగా మధ్యాహ్నం 2-30 గంటలకు చండీగఢ్ కంట్రోల్ టవర్‌కు చివరిసారి సందేశం అందింది ఆ తర్వాత సంబంధాలు తెగిపోయాయి.

విమానంలో ఉన్న 98 మందిలో పైలట్లు రక్షణమంత్రిత్వశాఖ సిబ్బందికి సైనికారికారులతోపాటు కొంత మంది సైనికపౌరులుకూడా విమానంలో ఉన్నట్టు తెలుస్తున్నది కాని ఆ పౌరులు ఎవరో తెలియలేదు.

రోటాంగ్ కనుమవద్ద విమానాలు ప్రమాదం సంభవించి ఉండవచ్చునని కొంటున్నారు.

అయితే ప్రమాదం జరిగినదనుకుంటే ఆ మండి కనుగుడు చేరుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ సమయానికి చండీగఢ్ కొండ ప్రాంతాలు తెల్లారాయిన సమయానికి సరిపోయినట్లే మోచూచూడాలి.

విమాన చోదక సిబ్బంది కెప్టెన్ ఫ్లయిట్ లెఫ్టినెంట్ పాండ్. కె. సింగ్ ఉన్నారు.

విమానంలో ప్రయాణం చేస్తున్న వారిలో నలుగురు సైనికారికారులు, ఒక సివిలియన్ అధికారి, ఆరుగురు విమాన చోదక సిబ్బంది.

అవతలివైపు కథ

నమ్మలను స్నానాలను గురించి అనేక కథలు అనేటా అనేటా వినవస్తూన్నాయి. అవతలివైపు కథ, అసలు కథ ఇది. సౌందర్య పరిపోషణకు, కాంతివంతమైన తాజాతనానికీ, విరజిమ్మే సౌరభానికీ ఎన్నికైన నమ్మ ఒక్కటే ఉండగలదు. కేరళ చందన నమ్ము! పురుషుడైనా, స్త్రీయైనా, పిన్నవారైనా, పెద్దవారైనా ప్రతి వారూ విశిష్టమైన బరానొకరై యుంటారు: కేరళ చందన నమ్మును నిత్యం వాడినప్పుడు.

రోజంతా శుభ్రంగా, సువాసనగా ఉండండి
పరిమళభరితమైనది
కేరళ చందన సబ్బు
తయారుచేసినవారు
కేరళ సోప్స్ అండ్ ఆయిల్స్ లిమిటెడ్, కాలికట్-11
(కేరళ ప్రభుత్వ సంస్థ)

వర్షిభుత్వ సాల్స్ వస్తువుల వేలం
ఎర్రిటేషన్ గ్రౌండ్స్‌లో పెద్ద మొత్తంలో వున్న సాల్ వస్తువులు 13-2-68 మధ్యాహ్నం 2 గంటలకు వేలం వేయబడును
సంప్రదించండి
మోడరన్ అండ్ పబ్లిక్ ఆక్షనర్స్-
హిమాయత్‌నగర్ హైద్రాబాద్ 29
ఫోన్: 52565
(A.A.)

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

భారత దేశములో
ఎక్కువగా
ప్రజాదరణ పొందిన
డిప్‌కో
పంపింగ్ సెట్
DIPCO
సిగిత్ (ఇండియా) సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ నెం. 952, బొంబాయి-1

PEARL/PUB SIS/4-D TEL
డిస్ట్రిబ్యూటరు
1. రిలయన్స్ ఇంజనీరింగ్ హౌస్,
16-6-18 అఫ్జల్ గంజ్ హైద్రాబాద్-2
(2) ఎన్. వి ఆర్. సన్స్,
కెరవారి వీధి విజయనగరం

రేపటి వారం:
అంజలి
రోజు 10.30 గంటలకు ప్రత్యేక ఉదయం ఆట
"సర్వో సుందరం"
(తెలుగు)
నాగేశ్, కె ఆర్. విజయ, ఎస్. వి. రంగారావు
రేటు: రు.0-60, 1-00, 1-40, 1-80

ఫోన్: 32647
నేడే చూడండి
RAHAT MAHAL ENGLISH HOUSE

C.COLUMBIA PICTURES presents The SAM SPIEGEL-DAVID LEAN production of
LAWRENCE OF ARABIA
TECHNICOLOR® SUPER-PANAVISION 70®
ఆటల సమయాలలో మార్పు గమనించండి
2-30, 6-00, 9-30

టి వోలి
సికిందరాబాద్
2వ వారం:
ONE MILLION YEARS B.C.
Starring RAQUEL WELCH · JOHN RICHARDSON
TECHNICOLOR® RELEASED BY WARNER BROS.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

విజయవంతమైన 9వ సంయుక్త వారం
అన్నివిధములందరిమన్ననలందిన అపురూపమైన సస్పెన్స్ చిత్రం
B.R. ఫిల్మ్స్
రామరాజ్య
దర్శకత్వం: బి.ఆర్. పంతులు
నిర్మాత: బి.ఆర్. చోప్రా
నాగార్జున, కె.ఆర్. విజయ, రవి
— విజయ రిలీజ్

తారాగణం: సునీల్ దత్, రాజ్‌కుమార్, రాజేశ్ ఖన్నా, ముంతాజ్ మరియు నూతన నటి "విమి"
దిల్‌షాద్ హైదరాబాద్ — ఆషా హైదరాబాద్
అజంతా — సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-15 6-00, 9-30
మూవీస్ రిలీజ్

8వ దిగ్విజయ సంయుక్త వారం

శ్రీ విజయలక్ష్మీ వారి
ఏన్ ఈవినింగ్ ఇన్ పారిస్
(ఈస్ట్‌మన్ కలర్)
పమ్మికపూర్, పరిశలాటాగూర్, కె. ఎస్. సింగ్ డేవిడ్ మునిపూరి, పాణి నిర్మాత, దర్శకుడు: పంగితం
శక్తిసామంత శంకర్ జైకిషన్
నవరంగ — కృష్ణా
హైదరాబాద్ — హైదరాబాద్
మినర్వా — కల్పనా
సికిందరాబాద్ — సికిందరాబాద్
రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30
సాదియా — ప్రకాష్
బోరంగాబాద్ — గుల్బర్గా
వి. మరిదేశ్వరరావుండి రోలిజ్

26వ సంయుక్త వారం:

జమరుద్ — హైదరాబాద్
రోజూ 3 ఆటలు: అపురూప చిత్రం ఆరంభ మధ్యేసమయాలు 2-30, 6-00, 9-30
— విజయ రిలీజ్

నేడే చూడండి
అక్షయ్‌కుమార్ పులిరంగడు

బసంత్ — హైదరాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

వాటంతట అవే భూమికి దిగే విమానాలు

లండన్, ఫిబ్రవరి 9

విమానాశ్రయం రన్‌వే. దాని పరిసరాలూ అంత స్పష్టంగా కనిపించని పరిస్థితులలో భూమి మీద నుంచి ఎట్టి సహాయమూ అవసరంలేకుండా, ప్రయాణీకులతో భూమికి దిగడానికి అవసరమయిన అనుమతి బ్రిటిష్ యూరోపియన్ ఎయిర్ వేస్ కాలూకు హీథ్రో నిడ్డలీ టెర్మినల్ విమానాలకు లభించినది. ప్రపంచమంతటిలో ఇట్టి అనుమతి లభించిన మొదటి పౌరవిమానాలు ఈ టెర్మినల్ విమానాలు.

ఎయిర్ రెజిస్ట్రేషన్ బోర్డు నుంచి ఈ అనుమతి లభించినది. భూమి మీద నుంచి 100 అడుగుల ఎత్తుకు తన విమానం దిగిన తరవాత, వెలుతురు పరిగ్గా లేకపోయినా, వాతావరణం గానీ, భూమి గానీ పరిగ్గా కనిపించని పక్షంలో తన విమానాన్ని భూమికిదించడమో — లేదా మళ్లా పోదకుడు నిర్ణయించుకొనవలసి ఉంటుంది. ఇప్పుడు లభించిన అనుమతి ప్రకారం విమానాన్ని పోదకుడు భూమికి దించవచ్చు.

భూమికి విమానాన్ని దించాలని పోదకుడు నిర్ణయించినతరువాతకూడా 65 అడుగుల ఎత్తు వరకూ విమానాన్ని బ్రిటిష్ స్టీల్ ఇండస్ట్రీస్ కాలూకు ఆటోమాటిక్ పరికరాల అదుపులో పెడుతని.

విమానం దానంతట అదే కిందికి దిగే 135 ప్రయోగాలు జరిగిన తరువాత ఈ అనుమతిని ఎయిర్ రెజిస్ట్రేషన్ బోర్డు మంజూరు చేసింది.

ఈ పద్ధతిలో విమానం భూమికిదిగితే ప్రమాదం జరిగే అవకాశాలుండవు పది లక్షలకు ఒకటిగా ప్రమాదం జరిగే అవకాశమున్నది-ప్రయోగాలలో విదితమయినది. ఈ ప్రమాదావకాశాలను ఇంకా తగ్గుతుంది.

బ్రిటిష్ యూరోపియన్ ఎయిర్ వేస్‌కు చెందిన ఒక్కటెలెట్ విమానాలు స్పష్టంగా కనిపించే మొదటి తరగతి వాతావరణ పరిస్థితులలో వాటంతట అవి 1967 ప్రారంభం నుంచీ భూమికి దిగుతున్నవి. 200 అడుగుల ఎత్తున ఉండగా రన్‌వే మీద 875 అడుగుల దూరం కనిపించే పక్షంలో భూమికి తన విమానాన్ని దించవచ్చునని పోదకుడు. ఈ పద్ధతిలో నిర్ణయించవచ్చు

రన్‌వే అవలు కనిపించని పరిస్థితులకు రేటుగరీ 3 ఆటూరు. ఈ పరిస్థితులలో ఆటోమాటిక్ పరికరాల ప్రయోగాలన్నీ విశదంచేసే ప్రయోగాలు. ఇప్పుడు జరుగుతున్న ప్రయోగాలు పూర్తయిన తరువాత ప్రారంభమవుతవి.

ఉత్పత్తివ్యయాన్ని బట్టి పాలధర నిర్ణయం

అఖిలభారత పాడి పరిశ్రమ సమావేశం సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (యు. ఎన్. ఐ)

పాలఉత్పత్తిని, తగు లాభాలను దృష్టిలో ఉంచుకుని పాల ఉత్పత్తిదారులకు చెల్లించే కొనుగోలు ధరను నిర్ణయించాలని ఇక్కడ జరిగిన అఖిలభారత పాడిపరిశ్రమల సమావేశం సిఫారసుచేసింది. వివిధ దశలలో ప్రతి కేంద్రంలో మా పాలతరగుదలను నిరోధక స్థాయికి పరిమితంచేయవలసి ఉంటుందనీ అందుకు అవసరమైన వివరాలను నిష్పాక్షికంగా, వాస్తవ పరిస్థితులకు అనుకూలంగా రూపొందించవలసి ఉంటుందని కూడా ఈ సమావేశం సూచించింది.

పాలిపదార్థులలో పాల ఉత్పత్తిని అధికంగా యడానికి ఉద్దేశించబడిన కేంద్రాలకు ఒక సమగ్ర పథకాన్ని పాడి పశువుల అభివృద్ధినిగురించి కూడా చర్చించింది.

సమగ్ర పాలధరపథకా కేంద్రాలు సమకూర్చే నిధులకోసం రాష్ట్ర సహకార బ్యాంకులు, వ్యవసాయ కరిపై వాన్స్ కార్పొరేషన్ సంస్థలు కూడా ఈ పరిశ్రమకు కావలసిన వనరులను సమకూర్చాలని ఈ సమావేశం సూచించింది.

కోయంబత్తూరు సంఘటనల పట్ల అన్నాదురై విచారం

మద్రాస్, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

గతరాత్రి కోయంబత్తూరులో జరిగిన సంఘటనలపట్ల మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై విచారం ప్రకటించారు.

హిందీ వ్యతిరేక ఆందోళన సాగిస్తున్న విద్యార్థులు దేశీయాంగ శాఖ ఉపమంత్రి శ్రీ రామస్వామిపై రాయి విసరగా ఆయనకు గాయాలు తగిలాయి. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తున్న సభలో గల్లంతు చేయడంతో సభ జరుగలేదు.

ఇట్టి సంఘటనలు — వాకు ఎంతో విచారం కలిగిస్తాయి. ప్రజాస్వామ్య భవిష్యత్తుకు కూడా ఇట్టి చర్యలు ఎంతో హాని చేయగలవని శ్రీ అన్నాదురై అన్నారు. ఇటి సంఘటనలకు పాల్పడ వద్దని విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేసారు.

అమెరికానుండి ఆహార పదార్థాల సరఫరా

వాషింగ్టన్, ఫిబ్రవరి 9

వచ్చే మూడు సంవత్సరాలలో అమెరికా నుండి (72 000 మెట్రిక్ టన్నుల మేలు (జొన్నపిండి) ఇండియా కరీదు చేస్తుంది ఈ ధాన్యం కొనుగోలుకు ఇండియా రూపాయలలో చెల్లించవచ్చు. జూన్ 30వ తేదీలోగా ఈ పరుకు ఇండియా చేపులకు చేరుతుంది.

ఇండియా అత్యావసర ఆహార అవసరాల కొరకు 3 కోట్ల లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సరఫరా చేయాలని 1967 డిసెంబరు 31వ తేదీన అమెరికాతో చేసుకొన్న ఒప్పందం ప్రకారం అమెరికా ప్రభుత్వం సోమవారంనాడు ఈ కొనుగోలుకు అనుమతి ఇచ్చింది.

ఈ ఒప్పందంతో 1951 లగాయతు ఇండియాకు అమెరికా సరఫరా చేసిన ఆహార ధాన్యాలు 5 కోట్ల 55 లక్షల టన్నులు దాటగలవు.

అమెరికన్ పబ్లిక్ లా 480 క్రింద సుమారు 550 లక్షల టన్నుల ఆహారం ఇండియాకు చేరింది. పి. ఎల్. 480 సరంగానే ఇంతకు ముందు శాంతికి ఆహార కార్యక్రమం, ఇప్పుడు స్వాతంత్ర్యానికి ఆహార కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి.

1967 డిసెంబరు ఒప్పందం క్రింద ఈ అమ్మకాల ద్వారా వచ్చే రూపాయలలో 87 శాతం ఇండియాలో ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు అప్పుగా ఇవ్వడం జరుగుతున్నది. ఇందులో అయిదు శాతం అమెరికన్ కంపెనీలలో కలిసి వ్యాపారం చేసే ప్రయివేటు ఇండియా కంపెనీలకు అప్పులు ఇవ్వటానికి కేటాయించారు.

తతిమ్మా 8 శాతం ఇండియాలోని అమెరికా రాయబార కార్యాలయం, కాన్సులేట్ నిర్వహణ వంటి అమెరికన్ ప్రభుత్వం అవసరాలకు వినియోగిస్తున్నారు.

Printed by K. K. Pattabhiram, B. A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. K. Nandagopal, L.M.L.L. Editor: Gora Sastry

ఆనేకు మహారాష్ట్ర శాసనసభ జోహార్లు

బొంబాయి, ఫిబ్రవరి 9 (యు.ఎన్.ఐ)

మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ ఎమ్.ఎస్. ఆనేకుమహారాష్ట్ర శాసనసభ ఉభయ సభలు నేడు శోకాంజలి ఘటించాయి. డాక్టర్ ఆనే మృతి పట్ల తమ సంతాపం తెలియచేస్తూ ఉభయ సభలలోనూ తీర్మానాలు ఆమోదించారు.

గత డిసెంబరు నెల 11వ తేదీన కోయ్నా నగర ప్రాంతంలో సంభవించిన భూకంపంలో మృతిచెందిన వారి పట్ల తమ సంతాపం ప్రకటిస్తూ మరొక తీర్మానాన్ని కూడా ఉభయ సభలు ఆమోదించాయి.

వివాహం

డక్కన్ క్రానికల్ మేనేజింగ్ ఎడిటరీకు పర్సనల్ అసిస్టెంట్ శ్రీ పి. ఆర్. జయరామన్ కుమార్తె కుమారి వనితాలక్ష్మికి శ్రీ వి. ఎమ్. కోదండపాణి ముదలియార్ కుమారుడు చి॥ వి. కె. జగన్ మోహన్ కి, కాంగ్రెస్ సికిందరాబాదులో శ్రీ సి. పి. ఎనుష్కోటి ముదలియార్ గృహంలో వివాహం నేడు అతిప్రశస్తంగా జరిగింది. దక్కన్ క్రానికల్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె ఆర్. నందగోపాల్, వారి సతీమణి, మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె ఆర్. పట్టాభిరామ్, వారి సతీమణి దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి పత్రికల సిబ్బంది, అనేకమంది అధికార, అనధికార ప్రముఖులు వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి శుభకలిచ్చారు.

నగరంలో నేడు

సికింద్రాబాద్ శంకర వీధిలో సాయంత్రం 6 గంటలకు వ్యాపారిమాధవ రావు అధ్యక్షతన బాల కేసరి బాలానంద సంఘం వార్షికోత్సవం. ఉప శ్రీ, శ్రీమతి రత్నప్రసాద్ ప్రసంగిస్తారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సర్టిఫికెటు పరీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 9

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సర్టిఫికెటు (లిఖిత) పరీక్ష 1968 మేలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు దిగువ కార్యక్రమప్రకారం జరుగుతుంది.

మే 1. మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ హెల్త్ ఎడ్యుకేషన్, మే 3. ప్రివెంటివ్ మెడిసిన్, ప్రథమ చికిత్స, మే 4 పరిసరాల పారిశుద్ధ్యం.

మౌఖిక, ప్రత్యక్ష పరీక్షల కార్యక్రమాన్ని తరువాత ప్రకటిస్తారు. ఈపరీక్షలన్నీ హైదరాబాదులోని ఉస్మానియా వైద్యకళాశాల, విశాఖపట్నంలోని ఆంధ్ర వైద్యకళాశాల, గుంటూరులోని వైద్యకళాశాలలో జరుగుతాయి. ఈ పరీక్షకు కూర్చునే అభ్యర్థుల రిజిస్టరు వెంబర్ల జాబితాలను ఆయా కళాశాలల సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ శాఖలలో నోటీసు బోర్డులపై పరీక్ష ప్రారంభంకావడానికి మూడు రోజులు ముందుగాఉంచుతారు పూర్తి పరీక్షకు రూ. 40 లు, ఒక్కొక్క పబ్లిక్షుకు రూ. 10 ల చొప్పున ఫీజు చెల్లించవలసిఉంటుంది.

ఫీజు చలాన్లతో సహా పరీక్ష దరఖాస్తులను ఆయా వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు 1968 మార్చి 16వ తేదీ లోపలికి చేరాలు చేయాలి. ఫీజును నిర్ణీత గడువులోగా చెల్లించినప్పటికి ఆలస్యంగా అందే దరఖాస్తులను పరిశీలించరు.

మంత్రుల పర్యటనలు

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి ఫిబ్రవరి 16వ తేదీన విమానంలో బెంగుళూరు వెళ్తారు. మర్నాడు అచ్చట దక్షిణాదిరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొని 18వ తేదీన నగరానికి తిరిగివస్తారు.

* *

రెవెన్యూ, కార్మిక పరిపాలన శాఖా మంత్రి శ్రీ వి. రాజు, ఫిబ్రవరి 10వ తేదీన హైదరాబాదునుంచి బెంగళూరు వెళ్ళి అచ్చట పట్టా సర్టిఫికెటు సంబంధిత పని అదేరోజు రాత్రి రాజధానికి చేరుకుంటారు.

* * *

మైసూరు మంత్రి పర్యటన

మైసూరు పశుసంవర్ధక శాఖా మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ఫిబ్రవరి 10వ తేదీన సాయంత్రం 3-50 గంటలకు విమానంలో హైదరాబాదు వచ్చి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు కారులో గుల్బర్గా వెళ్తారు. ఫిబ్రవరి 13వ తేదీన తిరిగి హైదరాబాదుకువచ్చి మర్నాడు సాయంత్రం 3-30 గంటలకు విమానంలో బెంగుళూరువెళ్తారు. ఆయన నగరంలో ఈ మధ్య అతిథిగృహంలో బస చేస్తారు.

16వ తేదీ నుండి రాష్ట్ర క్రీడోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9

ఆంధ్రప్రదేశ్ క్రీడా విషయాల మండలి ఆధ్వర్యంలో లాల్ బహదూర్ స్టేడియంలో యీ నెల 16 17 18వ తేదీలలో బాలుర రాష్ట్ర క్రీడోత్సవాలు (1967) జరుగుతాయి. దిగువ పేర్కొన్న ఆటలపోటీలు జరుగుతాయి.

1. పురుషులు, బాలురు, బాలికలకు అథెటిక్స్ 2 పురుషులు, బాలురు బాలికలకు వాలీబాల్ 3. పురుషులు బాలురు బాలికలకు కబడ్డీ 4. పురుషులు బాలురకు బాల్ బాడ్మింటన్.

గ్రామ ప్రాంతాలలో ప్రజలు ఆయా ఆటలలో విరివిగా పాల్గొనడానికి వీలుగా క్రీడా మండలి జిల్లా క్రీడా విషయాల మండలుల అధ్వర్యంలో 1967 డిసెంబరు, 1968 జనవరి నెలలో బాలు, జిల్లా స్థాయిలలో క్రీడోత్సవాలు నిర్వహించింది. వీటిలో గెలుపొందినవారు, 1968 జనవరిలో ఏలూరు నెల్లూరు, కడప, కరీంనగర్, నల్గొండలలో జరిగిన మండల స్థాయి పోటీలలో కూడా పాల్గొన్నారు. మండలస్థాయి సంఘం ఎన్నికచేసిన ఉత్తమ జట్లు, గెలుపొందిన అథ్లెట్లు జిల్లా నగరాల మండలానికి ప్రాతినిధ్యం వహిస్తున్న జట్లతో పోటుగా లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర క్రీడోత్సవాలలో పాల్గొంటారు సుమారు 800 మంది క్రీడాకారులు పాల్గొనవచ్చునని కుంటున్నారు

ఈ క్రీడోత్సవాలను ఫిబ్రవరి 16 వ తేదీ సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రారంభిస్తారు.

ఫిబ్రవరి 18 వ తేదీన సాయంత్రం 4-00 గంటలకు జరిగే ముగింపు ఉత్సవానికి విద్యామంత్రి శ్రీ టి.వి. రాజు పులు ముఖ్య అతిథిగా ఉంటారు.

నగరంనుండి ఇతర ప్రాంతాలకు విమానంలో ద్రాక్షపళ్ళ రవాణా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు, ఫిబ్రవరి 9

హైదరాబాదునుండి దేశంలోని ఇతర ప్రాంతాలకు ఆనబ్-ఎ-షాహి ద్రాక్షపళ్ళను చేరవేయడానికి ప్రత్యేక విమాన సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ నిర్ణయించింది. తగ్గింపురేట్లకు లండన్ తదితర విదేశీ ప్రాంతాలకు ఈ ద్రాక్షపళ్ళను రవాణా చేయడానికి ఎయిర్ ఇండియాకూడా ఏర్పాట్లు చేయవచ్చునని తెలుస్తున్నది.

ఈ విషయాన్ని నేడిక్కడ రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి వెల్లడి చేశారు. భారత రైల్వేల ఇంజనీరింగ్, టెలికమ్యూనికేషన్ స్కూల్‌లో ఈ సంవత్సరపు ముగింపు సమావేశంలో తమ అధ్యక్షోపన్యాసంలో వెల్లడి చేశారు.

హైదరాబాదు పరిసర ప్రాంతాలలో సాలీనా 1500 నుండి 2000 టన్నుల ద్రాక్షపళ్ళు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ సంవత్సరం ఈ ద్రాక్షపళ్ళ ధర పడానికి తగ్గిపోయింది. వీటిని ఇతర ప్రాంతాలకు త్వరితంగా పంపించడానికి ఉత్పత్తిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

ధాన్యం బియ్యం రవాణా పెరుగుదల

సికింద్రాబాద్, ఫిబ్రవరి 9

ఆంధ్రప్రదేశ్ నుండి ధాన్యం, బియ్యం రవాణా గత నెలలో సూతన స్థాయి నందుకుంది. జనవరి నెలలో దక్షిణ మధ్య రైల్వేలో 4079 బ్రాడ్ గేజ్ వేగన్లు 102.7 మిటర్ గేజ్ వేగన్ల మేర వరకు రవాణాఅయింది. వీనిలో 1871 బ్రాడ్ గేజ్ వేగన్లు, 251 మిటర్ గేజ్ వేగన్ల మేరవరకు కేరళ రాష్ట్రానికి రవాణాఅయింది.

ఈ ధాన్యం, బియ్యపు రవాణాను దక్షిణమధ్య రైల్వే ప్రత్యేకంగా బ్లాక్ రేకలలో యేర్పరచింది. ఇటువంటి బ్రాడ్ గేజ్ 29 మిటర్ గేజ్ 15 ప్రత్యేక రైళ్లు నడపబడ్డాయి. ఈ రవాణా అత్యంత త్వరితగామి. సమర్థవంతగాను జరిగేటందుకుగాను దక్షిణ మధ్య రైల్వే పుద్యోగులు భారత ఆహారసంస్థ పుద్యోగులతోను, స్థానిక సేకరణవ్యవస్థ పుద్యోగులతోను ప్రత్యేకసమన్వయ సంబంధాలను యేర్పరచుకొన్నారు.

ఆంధ్రజిల్లాలలో హిందీ వ్యతిరేక ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 9 (పి.టి.ఐ)

ఆంధ్ర జిల్లాలలో హిందీ వ్యతిరేక కొద్యమం నేడు కూడా కొనసాగినప్పటికి అవాంఛనీయమైన సంఘటనలేవీ జరుగలేదని పోలీసు ప్రధాన కేంద్రానికి అందిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

కడపజిల్లాలోని పొద్దుటూరులో ముగ్గురు విద్యార్థులు ఒకరి తరువాత ఒకరుగా సాగిస్తున్న 24 గంటల నిరాహారదీక్ష నేడుకూడా సాగినది.

మహిళా కళాశాల మూసివేతను నిరాకరించడంపట్ల ప్రిన్సిపాల్ పైకి నిరసనగా నెల్లూరులో 8 మంది విద్యార్థులు నిరాహారదీక్ష ప్రారంభించారు.

విశాఖపట్టణంలో విద్యార్థులు గత బుధవారం ప్రధాని గర్లపొమ్మ తగుల పెట్టారు. కృష్ణా జిల్లాలోని మాచవరం రైల్వే స్టేషన్‌లో రైలు ఆపికి విద్యార్థులు నష్టం కలిగించారు.

కాకినాడ వైద్యకళాశాల విద్యార్థులు కూడా నిన్నటి నుండి ఆందోళనలో చేరారు.

సందర్శించండి:
అఖిలభారతపారిశ్రామికప్రదర్శనం హైద్రాబాద్
నేడు: ప్రదర్శన ఆఖరు రోజు

9వ దిగ్విజయ సంయుక్త వారం:
టైగర్ సాలిడక్షన్స్
అనాథుడు
దర్శకత్వం, రాం కృష్ణ, కె ఆర్ విజయ రామకృష్ణ, ముక్కామల

లిబర్టీ — బషీర్ బాగ్ | ప్రకాశ్ — మంగళ్ హాట్ | అలంకార్ — సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-15, 6-00, 9-30
5వ వారం సరోజ్ — వరంగల్
తదుపరి మార్పు ప్రభాత్ — నిజామాబాద్ పూజా రిలీజ్

5వ దిగ్విజయ సంయుక్త వారం:
నేటి యువతీ యువతులకు చక్కని సందేశాన్నిచ్చే ప్రబోధాత్మకచిత్రం
వీనూస్టూడియోస్ వారి
పుణ్యవతి
దర్శకత్వం: దాదా మిరాసీ
డా॥ పద్మశ్రీ ఎన్. టి. రామారావు, శ్రీప్రియమణి, ఎస్. వి. రంగారావు, పద్మశ్రీ భానుమతి, పద్మశ్రీ నాగయ్య, హరనాథ్,
సాగర్ — హైదరాబాద్ మనోహర్ — సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.
రామా — వరంగల్ జగతీ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

పి.ఎస్.ఆర్. పిక్చర్స్ presents
రణభేరి
దర్శకుడు గిడుతూరి సూర్యం
దివ్యదత్త



హర్షవర్ధన్ — హైదరాబాద్ | రీగల్ — కరీంనగర్ | అప్సర — లాల్ దర్వాజ
హ్యాపీ డేస్ — సికింద్రాబాద్
ఈరోజు రెండు 4 ఆటలు: ఉ. 11-00, 2.30, 6-00, 9-30
మరియు లక్ష్మి — వరంగల్

వయసు ముదిరినా వలపు చాలని కొత్తరకం జంట.



అశోక్ — హైదరాబాద్ అంజలి — సికింద్రాబాద్ ప్రియా — వరంగల్
రోజూ 3 ఆటలు:
మ: 2-30, 6-00, 9-30 మ: 2-15, 6-00, 9-30
ఫీపాయలు చెల్లనేరవు

నేడే చూడండి! నేడే చూడండి!!
విజయా వారి "గుండమ్మ కథ"
(సరోజా ప్రొడక్షన్స్ కథ) (తెలుగు)
ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, జమున, ఎస్. వి. రంగారావు
కమల్ — హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 విజయ రిలీజ్

విజయవంతమైన 6వ సంయుక్త వారం
పద్మశ్రీ యన్. టి. రామారావు నటించిన
"వినోదమే ప్రధానమైన అపూర్వ హాస్యమయ చిత్రం"

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30